విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

బుధవారం 30 అక్టోబరు 2024 8 పేజీలు

గుంటూరు కార్పొరేషన్‌కు అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వ పీఎం స్వానిధి ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 24,197 అప్లికేషన్ లకు గాను బ్యాంక్‌ల నుంచి 21,594 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందించడంతో దేశంలో తొలి స్థానంలో నిలిచిన గుంటూరు నగరపాలక సంస్థకు మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ అవార్డ్, ప్రశంసా పత్రాన్ని నగర కమిషనర్ పులి శ్రీనివాసులుకు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పీఎం స్వానిధి పథకంలో వీధి వ్యాపారులకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు అందించే కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో దేశంలోనే అధిక సంఖ్యలో రుణాలు అందించడం ద్వారా జాతీయ స్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థకు ప్రత్యేక గుర్తింపు సాధించామని తెలిపారు. అవార్డ్ అందించిన మంత్రి గుంటూరు నగరపాలక సంస్థను అభినందించారు.

అపార్ ఐడీలోని ఇబ్బందులు

పరిష్కరించాలి

ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారిగా నూతనంగా విధులలో చేరిన సీవీ రేణుకను ఎస్టీయూ జిల్లా శాఖ పక్షాన మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌టీఎఫ్ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో సమస్యలను ప్రాతినిధ్యం చేశారు. అపార్ ఐడీ జనరేషన్‌లోని ఇబ్బందులను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జనరేట్ కాబడిన అపార్ ఐడీల విషయంలో జరిగిన తప్పులను సవరించుకునే అవకాశం ఎంఈఓ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల

మిగతా 2 లో ...

విజయవాడ కార్పొరేషన్‌కు ప్రైజ్ అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్రంలో మెగా అండ్ మిలియన్ ప్లస్ సిటీస్ కేటగిరీలో విజయవాడ నగర పాలక సంస్థకు ప్రైజ్ అవార్డు దక్కింది. మెప్మా ఆధ్వర్యంలో స్థానిక తుమళ్లపల్లి కళాక్షేత్రంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రైజ్ అవార్డ్స్ 2023-24 పురస్కారాల్లో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ శాఖామంత్రి పొంగూరు నారాయణ చేతులు మీదుగా ఈ అవార్డును కమీషనర్ ధ్యానచంద్ర అందుకున్నారు. రాష్ట్రంలో మెగా అండ్ మిలియన్ ప్లస్ సిటీస్ కేటగిరీలో విజయవాడ నగరపాలక సంస్థకు ఈ అవార్డు దక్కింది. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు నేషనల్ అర్బన్ లైవ్‌లిహుడ్ మిషన్‌లో భాగంగా ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండార్స్ ఆత్మనిర్భర్ నీధి ద్వారా వీధి విక్రయదారులకు రుణ సదుపాయాం కల్పించి నందుకు నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర ఈ అవార్డును అందుకున్నారు.

విద్యుత్ భారంపై 3న నిరసన

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: అసలే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, వరదలు, అతివృష్టిలతో రాష్ట్ర ప్రజలు సతమతమవుతుంటే గత ఎన్నికల్లో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం (ఎఫ్‌పీపీసీఏ) మాటున 3 ఏళ్ల క్రితం 2020-23లో వాడుకున్న కరెంటుకు ఇప్పుడు వినియోగదారుల నుంచి సర్దుబాటు, (టూ అప్) ఛార్జీల పేరుతో బాదుడుకు అనుమతినివ్వడం 6,072 కోట్లు అదనపు వసూళ్ళకు అనుమతినివ్వడం వాగ్దానాలకు పూర్తి భిన్నంగా ఉందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. స్థానిక దాసరి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు బిల్లులను నియంత్రిస్తామని, సోలార్ పథకం ద్వారా బిల్లుల భారం తగ్గిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కాకుండానే 44 శాతం బిల్లులు పెంచడం దేనికి నిదర్శనం ? అని ప్రశ్నించారు. ఇంకా 11,826 కోట్ల బకాయిలు ఉన్నాయని వాటిని డిసెంబరు నుంచి వసూలు చేస్తామని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తుందన్నారు. ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరించి ఎన్నికల వాగ్దాన్నాని నిలబెట్టు కోవాలని సీపీఐ డిమాండు చేస్తుందన్నారు. పెంచిన ట్రూ అప్ ఛార్జీల భారాన్ని వెంటనే

మిగతా 2 లో ...

ఏఐటీయూసీ ఆవిర్భావాన్ని ఘనంగా నిర్వహిద్దాం

గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి, మేడా పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో అరుణ్ కుమార్, హనుమంతరావులు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ నాటికి ఏఐటీయూసీ ఆవిర్భవించి 105 సంవత్సరాలు అవుతుందని, ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు, కార్యకర్తలు 31న వాడవాడల ఏఐటీయూసీ జెండాలు ఎగరవేసి పండుగ వాతావరణం సృష్టించాలని అన్నారు. 1920 అక్టోబర్ 31వ తేదీ బొంబాయి నగరంలో ఏఐటీయూసీని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌గా స్థాపించారని తెలిపారు. ఆనాడు జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో కార్మికులందరినీ మమేకం చేయటం కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా కార్మిక సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి కార్మిక సంఘాలతో కార్మికులను స్వాతంత్ర పోరాటంలో మమేకం చేసి స్వాతంత్రం సిద్ధించేంతవరకు పోరాటం కొనసాగించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం 44 కార్మిక చట్టాలను సాధించిన ఘనత ఒక్క

మిగతా 2 లో ...

ఫీజు రీయింబర్స్ నిధులు

విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఏఐఎస్ఎఫ్ ది పోరాటాల, త్యాగాల చరిత్ర అని ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు చెప్పారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్షుడు మేఘావతు సాయినాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1936 ఉత్తరప్రదేశ్ లక్నోలో

మిగతా 2 లో ...

యువత ప్రాధాన్యత పెరగాలి

సీపీఐ రాష్ట్ర నాయకులు నార్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-చల్లపల్లి : రాజకీయాల్లో యువత ప్రాధాన్యత పెరగాలని, ప్రత్యేకించి కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురుకైన నాయకత్వం ముందుకు రావాలని సిపిఐ రాష్ట్ర నాయకులు నార్ల వెంకటేశ్వరరావు పిలుపునిచారు. దివి తాలూకా కమ్యూనిస్టు దిగ్గజలు హనుమానుల శివరామ కృష, మల్లు పెద్ది కృష్ణ మోహన్ ల 26 వ వర్ధంతి కార్యక్రమం మండల పరిధి లోని వక్కలగడ్డ లో మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి పెన్నుముప్పుగా పొంచి ఉన్న ఫాసిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు యువతరం ముందుకు రావాలని కోరారు. దేశ రాజకీయాలలో దివి తాలూకాకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. హనుమానుల శివరామకృష్ణ,మల్లు పెద్ది కృష్ణమోహన్ల స్ఫూర్తితో పార్టీలకు అతీతంగా యువతను చైతన్యపరిచి భవిష్యత్తు రాజకీయాల వైపు నడిపించేందుకు వక్కలగడ్డ వేదిక కావాలన్నారు. హనుమానుల శివరామకృష్ణ,

మిగతా 2 లో ...

కార్మికుల సంఖ్యను పెంచండి : కోట మాల్యాద్రి 5

రేపు చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రథమ మహాసభ 3

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం : కలెక్టర్ నాగలక్ష్మీ 8

పాతబస్తీ.. ముమ్మర గస్తీ 2

(మొదటి పేజీ తరువాయి)

అపార్ ఐడీ జనరేషన్‌లోని ఇబ్బందులు పరిష్కరించాలి

లాగిన్‌లో ఇవ్వాలని కోరారు. ఎస్ఏఎంపీ-2 ప్రశ్నాపత్రాలను కాంప్లెక్స్ స్థాయిలో పంపిణీ జరుపుటకు అందుబాటులో ఉంచాలని, మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతుల సీనియారిటీ జాబితాను మెరిట్ కం రోస్టర్ విధానంలో తయారుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన డీఈఓ రేణుక మాట్లాడుతూ అపార్ ఐడీ జనరేషన్ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో చురుకుగా జరుగుతున్నందున జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ చురుకుగా పనిచేసి గుంటూరు జిల్లాను అగ్రభాగాన ఉంచడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు వి.ప్రసాద్ రావు, కార్యదర్శి కె.జోజప్ప, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎల్.వీరాంజనేయులు, సీనియర్ నాయకులు డీపీ జోసఫ్, బి.సురేష్, పి.శ్రీనివాసరావు, పి.ప్రసాద్, సాలార్ బెగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారంపై 3న నిరసన

ఉపసంహరించాలని కోరుతూ సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యనా నవంబరు 3వ తేది సోమవారం జిల్లాలోని అన్ని నియెజకవర్గ, మండల కేంద్రాలలో విద్యుత్ సబ్ స్టేషన్లు, వార్డు సచివాలయాల వద్ద నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావాన్ని ఘనంగా నిర్వహిద్దాం

ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. ఈనాడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండో సారీ అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్న ఈ తరుణంలో రానున్న రోజుల్లో కార్మికులందరూ ఏకమై బీజేపీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా కోశాధికారి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఇసుక కొత్త పాలసీ తెచ్చి కార్మికులను ఆదుకుంటామని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తీరా అధికారంలో వచ్చిన తరువాత తీసుకువచ్చిన ఇసుక పాలసీలో నేటికి ధరలు దిగిరాకపోవడంతో గృహ యజమానులు ఇసుక కొనలేక పనులు నిలిపివేయడం వలన కార్మికులకు పనులు లేక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని ఇసుక కోసం దరఖాస్తు చేస్తున్న 24 గంటల లో గృహ యజమానులకు ఇసుక అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దులలో భద్రత పెంచి ఇతర రాష్ట్రాలకు ఇసుక లారీలు వెళ్లకుండా కట్టడి చేయాలని, సంక్షేమ బోర్డును ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

యువత ప్రాధాన్యత పెరగాలి

మల్లు పెద్ది కృష్ణమోహన్లు తాము నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టు నేతలుగా ఉండి ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. తొలుత పార్టీ నాయకులు శివరామకృష్ణ, కృష్ణమోహన్ల చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్నకుమారి, విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు గుత్తికొండ రామారావు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీలు ప్రసంగించగా పార్టీ నాయకులు నక్క శ్రీనివాసరావు, మల్లు పెద్ది బోసు, పాలడుగు రత్నబాబు చంద్ర సుబ్బారావు డొక్కు శ్రీనివాసరావు, హనుమానుల రాణి కుమారి, పెనుముచ్చ ప్రభాకర్‌రావు, పెనుముచ్చ రాజరత్నం, అట్లు వెంకటేశ్వరరావు, అల్లూరి బాబురావు, మల్లిపెద్ది రాజా, ఆర్ఎంపి శేషు, కొల్లూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపి శేషుకి సన్మానం

స్వచ్ఛ సుందర చల్లపల్లి స్ఫూర్తితో వక్కలగడ్డలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహిస్తున్న శేషు ను సిపిఐ రాష్ట్ర నాయకులు నార్ల వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఫీజు రీయింబర్స్ నిధులు విడుదల చేయాలి

ప్రేమ్ నారాయణ భార్గవ్, బఖ్రుద్దీన్ విద్యార్థి నేతలు దేశ విముక్తికి పోరాడే సంకల్పంతో ఏఐఎస్ఎఫ్‌ను ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఏర్పడిన తొలి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. మహమ్మద్ అలీ జిన్నా అధ్యక్షతన జరిగిన ఏఐఎస్ఎఫ్ తొలి సభలో నెహ్రూ ప్రసంగించారని, మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ సందేశాలు పంపారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే సెమిస్టర్ పరీక్షలకు హాజరవ్వటానికి హాల్ టికెట్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. తల్లికి వందనం పేరు మార్చినా కూటమి ప్రభుత్వం తల్లుల ఖాతాల్లో నగదు జమచేయలేదన్నారు. చిలకలూరిపేట ప్రాంతంలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నా క్రీడా ప్రాంగణం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. వీటి సాధనకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల తరుపున నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, ఏఐఎస్ ఎఫ్ నాయకులు షేక్ యాసిన్, నాయుడు సాయి శ్రీనాథ్, దాసరి హేమంత్, పాతపట్నం గోపి, కంచర్ల లిఖిత్, గుడిపల్లి జగదీష్, తెల్లబాటి సాహిత్ కుమార్, సీపీఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, తన్నారు వెంకటేశ్వర్లు, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

విశాలాంధ్ర-పెడన : దీపావళి ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా, బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా, అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. పెడనలో గుడివాడ వెళ్ళు బైపాస్ రోడ్డు వద్ద దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయనున్న బాణాసంచా దుకాణాల ప్రాంతాన్ని కలెక్టర్ బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, పోలీస్ అధికారులు, ఫైర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. బాణాసంచా దుకాణాలు వద్ద అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే స్పందించి అత్యవసరంగా ప్రమాదాలు నివారించేందుకు తగిన నీటి వనరులు ఉండేలా మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్లను సిద్ధంగా ఉంచాలని, ప్రతి దుకాణం వద్ద వాటర్ డ్రమ్ము, మట్టి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎస్పీ ఆర్ గంగాధర్ రావు భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. బందరు ఆర్డీఓ కే స్వాతి, మున్సిపల్ కమిషనర్ కె గోపాల్ రావు, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం, తహశీల్దారు అనిల్ కలెక్టర్ వెంట ఉన్నారు.

అగ్ని ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుడివాడ : దీపావళి ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా, బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక దొండపాడు కాలువ సెంటర్ వద్ద దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయనున్న బాణాసంచా దుకాణాల ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, పోలీస్ అధికారులు, ఫైర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్‌డివో జి.బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం, సహాయ ఫైర్ అధికారి జె.ఆంజనేయులు, తాసిల్దారు వి.రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కమ్యూనిష్టు కొలుసు చింతయ్య మృతి

విశాలాంధ్ర-మోపిదేవి : కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కొలుసు చింతయ్య (75) అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం రాత్రి మృతి చెందారు. దివిసీమ కమ్యూనిస్టు ఉద్యమంలో ముఖ్య నాయకుల్లో ఒకరైన కంఠమైన అచ్యుతరామయ్య సమకాలికుడిగా అనేక భూ పోరాటాల్లో ముందుండి నడిచారు. మోపిదేవి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం డైరెక్టర్గా నిజాయితీతో అంకితభావంతో పనిచేశారు. జీవితాలు కాలో పేదల కోసం సాగిన అనేక భూ పోరాటాలలో చింతయ్య ముందుండి నడిచేవారు. చింతయ్య మృతి వార్త తెలుసుకుని సీపీఐ రాష్ట్ర నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి అడ్డా ప్రసాద్ బాబు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు డొక్కు శ్రీనివాసరావు, విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, పార్టీ నాయకులు చంద్ర సుబ్బారావు, కొలుసు లక్ష్మయ్య, బండి రామకృష్ణ రావి ప్రభు ప్రసాద్, తదితరులు చెంతయ్య మృతదేహాన్ని సందర్శించి విప్లవ జోహార్లు అర్పించారు.

ఈవీఎం గోదామును తనిఖీచేసిన కలెక్టర్ నిదిమీనా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గొల్లపూడి మార్కెట్ మార్డులోని భద్రపర్చిన ఈవీఎం గోదామును జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ నిదిమీనా మంగళవారం తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈవీఎంలు భద్రపర్చిన జిల్లా ఎలక్షన్ గోదాముకు వేసిన సీల్‌ను, ఈవీఎంల రక్షణకు ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమారా నిఘాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేశారు. ఈ తనిఖీలో డీఆర్‌వో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డీటీ మధుబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గండి పూడ్చండి మహా ప్రభో - బీసీ కాలనీవాసులు

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని పాపవినాశనం గ్రామంలో పుష్కర్ ఘాట్ వద్ద "ఆది ఆంధ్ర ఫీల్డ్ కోపరేటివ్ సొసైటీ" వారు కొట్టిన గండి పూడ్చి మాకు జీవనోపాధి కల్పించాలని బీసీ కాలనీ వాసులు తమ గోడు విన్నవించుకుంటున్నారు. సుమారు బిసి కాలనీలో 2 వేల గొర్రెలను, 500 పశువులు ఉన్నాయని అవి నీళ్లు తాగటానికి కూడా వెళ్ళనీయకుండా ఉండటమే కాక లంక మేతకు వెళ్ళటానికి ఎంతో ఇబ్బందిగా ఉందని బీసీ కాలనీవాసులు ఎంతో ఆవేదన చెందుతున్నారు. మా గోడు పట్టించుకునే నాధుడు లేడా అంటూ కన్నీరు పర్వం అవుతున్నారు. ఆ కాలనీ పెద్దలు మాట్లాడుతూ మా కాలనీ వాసులకు కృష్ణానదిలోకి వెళ్ళటానికి దారి ఉందా లేదా అధికారులు సర్వే చేసి చూపాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎడ్ల బండ్లతో ఇసుకతోలుకమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు ఇచ్చినప్పటికీ తోలుకోవడానికి వీలు లేకుండా పుష్కర ఘాటుకు ఆది ఆంధ్ర సొసైటీ వారు గండి కొట్టి ఎడ్లబండ్లు తోలుకునేవారు కడుపు కొడుతున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇలా చేస్తే మా ముక్తి గడిచేది ఎట్లా అని మా భార్య పిల్లల్ని ఎలా బతికించుకోవాలి పిల్లలు ఫీజులు ఎలా కట్టుకోవాలి అని ఆవేదన చెందుతున్నారు. మండల మెజిస్ట్రేట్, ఆర్డీవో జిల్లా మెజిస్ట్రేట్ ఈ విషయంలో చొరవ తీసుకొని మాకు న్యాయం చేసి మాకు జీవనోపాధి కల్పించాలని, మూగ జీవాలకు దాహం తీర్చాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు అలాగే ఎడ్ల బండ్లతో ఇసుక తోలుకునే అనుమతులు ఉన్నప్పటికీ ఆది ఆంధ్ర ఫీల్డ్ సొసైటీ వారు పుష్కర ఘాట్కు గండి కొట్టి నిలుపుదల చేశారని గండి పూడ్చి మాకు న్యాయం చేయాలని బీసీ కాలనీవాసులు కోరుతున్నారు.

పాతబస్తీ.. ముమ్మర గస్తీ

- అర్ధరాత్రి బైకులపై ఏసీపీ, సీఐ, ఎస్ఐలు తిరుగుతూ ముమ్మర సోదాలు
- మద్యం తాగుతూ రోడ్లపై ఉన్నవారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అర్ధరాత్రి పోలీసు అధికారులు రావడంతో ఆకతాయిలు ఉరుకులు పరుగులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషను పరిధిలోని ఆకతాయిలను అర్ధరాత్రివేళ ఉరుకులు పరుగులు పెట్టించారు. రోడ్ల వెంబడి, నిర్మానుష్య ప్రదేశాల్లో చేరి మద్యం తాగుతున్న వారి మత్తు వదిలించారు. ఒక్కసారిగా ఏసీపీ, సీఐ, ఎస్ఐలు, పెద్ద సంఖ్యలో పోలీసులు బైకులపై గస్తీ నిర్వహిస్తూ రోడ్డెక్కడంతో ఆకతాయిలు, అల్లరిమూకలు భయంతో పరుగులు తీశారు. వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు, సీఐ కొండలరావు నేతృత్వంలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు సోమవారం రాత్రి 11 నుంచి 2 గంటల వరకు బైకులపై ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పాతబస్తీలోని వించిపేట, నైజాంగేటు సెంటర్, ఖాధర్ సెంటర్, లంబాడిపేట, అడ్డరోడ్డు, వైఎస్సార్ కాలనీ ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేశారు. బైకులపై పోలీసు అధికారులు ఆకస్మికంగా రావడంతో ఖంగుతిన్న మందుబాబులు, ఆకతాయిలు పరుగులు తీశారు. కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. రోడ్లపై మద్యం తాగుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఏసీపీ దుర్గారావు, సీఐ కొండలరావు హెచ్చరించారు.

సర్టిఫికెట్స్ పోయినవి

ముత్యాల లక్ష్మీ దీపక్, తండ్రి: ముత్యాల వెంకట రామారావు, అను నేను ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ మారుతీనగర్ డోర్ నెం. 31-9-8/19 నందు నివసిస్తున్నాను. యావన్మందికి తెలియజేయునది ఏమనగా.... నేను **ది. 28-09-2024వ తేదీన ఉదయం 11 గం.ల సమయంలో** ఒరిజినల్ ఎల్.ఎల్.బి. డిగ్రీ సర్టిఫికెట్, ది బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఎట్ అమరావతి ఎన్‌రోల్‌మెంట్ సర్టిఫికెట్స్ మరియు మార్క్‌లిస్టు తీసుకొని విజయవాడ సివిల్ కోర్టు వద్ద జిరాక్స్ పొంది తిరిగి సివిల్ కోర్టు వచ్చి ఒరిజినల్స్ కొరకు వెతుకగా నా ఫైలులో ఒరిజినల్ సర్టిఫికెట్స్ మిస్ అయినట్లుగా గమనించి వాటి కొరకు మార్గమధ్యములో మరియు జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళి ఎంక్వయిరీ చేయగా ఎటువంటి సర్టిఫికెట్స్ మార్గమధ్యలోగాని, దారిలోను, జిరాక్స్ షాపునందు, చుట్టు ప్రక్కల విచారించినా వెతికినా దొరకలేదు కనుక ఎవరికైననూ దొరికిన యెడల యీ దిగువ అడ్రసుకు అందజేయగలరు.

ముత్యాల లక్ష్మీ దీపక్
మారుతీనగర్, విజయవాడ.
సెల్ : 9985151308

ఇసుక వాహనాలు పట్టివేత

విశాలాంధ్ర- నందిగామ: మునేటిలో ప్రభుత్వ గుర్తింపులేని రీచ్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 11 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని నందిగామ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ వైవివిఎల్ నాయుడు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అసత్య ఆరోపణలు నమ్మొద్దు : తహశీల్దార్

విశాలాంధ్ర- కంచికచర్ల: దీపావళి మందు గుండు సామాగ్రి షాపుల అధికారిక అనుమతుల విషయంలో వచ్చిన అసత్య ఆరోపణలను కంచికచర్ల తహసిల్దార్ జాహ్నవి ఖండించారు. ప్రజల సురక్షి తను దృష్టిలో ఉంచుకొని అధికారిక అనుమతు లు జారీ చేయు విషయంలో స్థలం పరిశీలించి అర్జీదారు లకు అనుమతి ఇచ్చామన్నారు. దీపావళి మందు సామాగ్రి అమ్మటానికి అనుమ తులు పొందిన వారు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

జాబ్ కార్డ్స్ ఫుల్ - లబ్ధిదారులు నిల్

విశాలాంధ్ర-వీరులపాడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం "సామాజిక తనిఖీ ప్రజావేదిక"లో ఫీల్డ్ అసిస్టెంట్‌ల చేతివాటం బయటపడింది. లక్షల రూపాయల నగదు దుర్వినియోగం అయినది. మండలంలోని 22 గ్రామల్లో 1 ఏప్రిల్ 2023 నుండి 31 మార్చి 2024 వరకు జరిగిన పనులపై అక్టోబర్ 14-28 తేదీలలో తనిఖీ చేశారు. ఈ తనిఖీలో గుర్తించిన అంశాలపై మంగళవారం జుజ్జూరులోని జల్లి ఏసోబు కమ్యూనిటీ హాలులో నిర్వహించిన 'సామాజిక తనిఖీపై ప్రజావేదికను ఏర్పాటు చేశారు. ప్రిసైడింగ్ అధికారి ద్వామా పిడి ఏ.రాము వద్ద గ్రామస్తుల అసిస్టెంట్‌ల చేతివాటంపై ఫిర్యాదులు చేశారు. బోడవాడ, తాటిగుమ్మి, వెల్లంకి, పెద్దాపురం, గోకరాజుపల్లి, వి.అన్నవరం గ్రామాల ప్రజలు వారి వద్ద ఉన్న ప్రూఫ్‌లతో పిడికి ఫిర్యాదు చేయగా ఆరోపిత ఫీల్డ్ అసిస్టెంట్‌ల విచారణ చేపడతామని తెలిపారు. వి.అన్నవరంలో 250 జాబ్ కార్డ్స్‌కి సుమారుగా 50 కార్డ్స్ ఫేక్ అని, వాటిలో కొన్నింటివి ఆధారాలతో పిడి ముందు గ్రామస్తులు వుంచారు. ఒక్క వి.అన్నవరం గ్రామంలోనే సుమారు రూ.6 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు, విచారణ చేపడితే రూ.10 లక్షలకు ఉండవచ్చని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోటేరు లక్ష్మి, జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, స్టేట్ రిసోర్సెస్ అధికారి సూర్య నారాయణ, ఎంపిడిఓ అరుంధతి దేవి, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భోజనశాల శుభ్రం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినుల భోజనశాలను అంగలూరు పాఠశాల హెచ్ఎం సూచనతో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ వారి ఆర్థిక సాయంతో మంగళవారం శుభ్రం చేయించుట జరిగినదని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ సభ్యులు పెరుమాళ్ళు, వైపీసీ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు జగన్మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండాలమ్మ సన్నిధిలో కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని శ్రీ కొండాలమ్మ అమ్మ వారిని మంగళవారం కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ మరియు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధం రావు సంయుక్తంగా దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ఉప ప్రధాన అర్చకులచే మరియు అర్చక స్వాములచే పూజ కార్యక్రమములు నిర్వహించిన అనంతరం వీరిరువురిని శేషవస్త్రం వస్త్రంతో సత్కరించి, అమ్మవారి చిత్ర పటమును మరియు ప్రసాదాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు అందజేశారు.

ఈవెంట్ డాన్సర్ అనుమానాస్పదంగా మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ ఆంధ్రప్రభ కాలనీలో ఓ ఈవెంట్ డాన్సర్ అనుమానాస్పదంగా మృతి చెందడం నగరంలో కలకలం రేపింది. కాకినాడకు చెందిన బంటుపల్లి వెంకట లక్ష్మీ(36) హైదరాబాద్‌లో ఈవెంట్ డ్యాన్సర్‌గా పనిచేస్తుంది. ఈనెల 28వతేదీన విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆమె స్నేహితురాలు జ్యోతి ఇంటికి వెళ్లింది. అక్కడే శ్రవణ్ అనే మరో స్నేహితుడు ఉన్నాడు. ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని స్నేహితురాలు జ్యోతి పోలీసులకు సమాచారం అందించింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మణికట్టుపై రక్తపు గాయాలు ఉన్నాయి. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆత్మహత్య చేసుకుందా? లేదా ఎవరైనా హత్య చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రథమ మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ: చేతివృత్తిదారుల సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభ నవంబరు 1వ తేది నిర్వహించనున్నట్లు సమాఖ్య జిల్లా కన్వీనర్ బుద్ధారపు వెంకట్రావ్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మైలవరంలోని శ్రీ మారుతి కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఈ మహాసభ జరుగు తుందన్నారు. ఈ మహాసభలో చేతివృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు, ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుట్టి రాయప్ప, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న చేతివృత్తిదారులు వారి వృత్తి నైపుణ్యంతో 28 రకాల సేవలందిస్తు న్నారని చెప్పారు. వీరంతా బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. వీరి ఆర్థిక సామాజిక అభివృద్ధి రంగాల్లో పెద్దపీట వేస్తామని పాలకులు ఓట్లు దండుకుని మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ మహాసభలో వృత్తిదారుల సమస్యలపై చర్చిస్తారని అన్నారు.

CHANGE OF NAME

I, Dwarakapula Ramalingeswara Rao (Old Name), S/o. Krishna Rao, R/o. Gurivindagunta (V), Pedaparupudi (M), Krishna Dist.-521 263 A.P. I, declare that I, have changed my name as **DWARAPAKULA RAMALINGESWARA RAO** (New Name). Here after my name is known and called as **DWARAPAKULA RAMALINGESWARA RAO.**

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **Hon'ble IV Addl Chief Judicial Magistrate (IV ACJM)** కోర్టు విజయవాడ వారి **PRC No.15/2016, CR No.359/2011, U/S 498(A), 302 IPC** పటమట **P.S.** కేసులో ముద్దాయి అయిన **రామిశెట్టి రామయ్య, 50**సం॥, నియర్ కోనసీమల శ్రీనివాసరావు హౌస్, కరెన్సీ నగర్, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, అనువారు **Hon'ble Court** నందు వాయిదాలకు హాజరు అగుటకు విఫలం అయినందున సదరు ముద్దాయిని కోర్టువారు ప్రకటించబడిన నేరస్థుడిగా పరిగణించినారు. కావున నెలరోజుల లోపు కోర్టుకు గాని లేదా పటమట **P.S.**కు గాని లొంగిపోవలసిందిగా తెలియపర్చటమైనది. మరియు సదరు ముద్దాయి ఆచూకీ తెలిసిన వారు పటమట P.S. నందు SHO గారికి తెలిపరచవలసిందిగా కోరడమైనది.

Station House Officer
Patamata P.S.
Cell : 9440627036, 7794897770

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా // జగ్గయ్యపేట బ్రాంచి, యన్‌టిఆర్ జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని **"యధాతథ స్థితి"**లో వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనము లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

ప. నెం.	ఋణగ్రహీత పేరు & ఖాతా నెం. & బ్రాంచి పేరు	వాహన వివరములు, రిజిస్ట్రేషన్ నెం., మోడల్	రిజర్వు ధర & ఇఎమ్‌డి	వేలం సమయం	వాహన వివరములకు సంప్రదించవచ్చు
1	శ్రీ బి. శ్రీకృష్ణ అకౌంట్ నెం.41123459346 బ్రాంచి: జగ్గయ్యపేట (20170)	MARUTI SWIFT VXI AP 39QH 2041 / 2022 / Petrol / ENGINE NO.K12NP1222851	Rs.4,00,000/- & Rs.40,000/-	11.00 AM to 12.00 NOON	9949811226 Sri Maniram Enterprises

ఇ-వేలం తేది మరియు సమయం: 02-11-2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు బిడ్ మొత్తం మీద 15% మొత్తము వెంటనే చెల్లించవలెను, మిగిలిన సొమ్మును 7 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) వాహనం రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును. (5) వాహనం పార్కింగ్ యార్డు యొక్క అద్దె విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. (6) ఇతర వివరములకు అధీకృత అధికారి, **SBI**, జగ్గయ్యపేట బ్రాంచి, యన్‌టిఆర్ జిల్లా, సెల్: 8075311145 నందు మరియు ఇ-వేలం కొరకు **please visit www.ibapi.in** నందు సందర్శించగలరు.

గమనిక: వాహనం యొక్క రిజిస్ట్రేషన్ పేరు మార్పునకు మొబైల్ నెం:9949811226ను సంప్రదించగలరు మరియు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను.

తేది: 29-10-2024, ప్రదేశం: జగ్గయ్యపేట — సం/- అధీకృత అధికారి, SBI, జగ్గయ్యపేట

సప్తగిరి గ్రామీణ బ్యాంక్
కంకిపాడు బ్రాంచి, కృష్ణా జిల్లా.

స్థిరాస్తి అమ్మకం బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 6(2), 8(6) క్రింద అమ్మకానికి ఉద్దేశిస్తూ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 6(2), 8(6) క్రింద అమ్మకానికి ఉద్దేశిస్తూ ప్రకటన

1. శ్రీ పోతురాజు రాంబాబు, తండ్రి: జయంతు, డి.నెం.3-190, మాలపల్లి, గోసాల గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా-521151 (ఋణగ్రహీత), 2.శ్రీమతి పోతురాజు అక్షయ, భర్త: రాంబాబు, డి.నెం.3-190, మాలపల్లి, గోసాల గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా-521151 (ఋణగ్రహీత), 3.శ్రీ పోతురాజు జయంతు, తండ్రి: బసవయ్య, డి.నెం.3-190, మాలపల్లి, గోసాల గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా-521151 (హామీదారు)

రిఫరెన్స్: యల్ఏయంపి లోన్ అకౌంట్ నెం.50029222838 శ్రీ పోతురాజు రాంబాబు & శ్రీమతి పోతురాజు అక్షయ (సహ-ఋణగ్రహీత), సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కంకిపాడు బ్రాంచి.

శ్రీ పోతురాజు రాంబాబు & శ్రీమతి పోతురాజు అక్షయ గార్లు సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కంకిపాడు బ్రాంచి ద్వారా లోన్ కలిగియున్నారు. లోన్ కొరకు తిరిగి చెల్లించుటకు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను తనఖా చేసియున్నారు. 1వ వారైన శ్రీ పోతురాజు రాంబాబు (ఋణగ్రహీత/తనఖాదారు), 2వ వారైన శ్రీమతి పోతురాజు అక్షయ (సహ-ఋణగ్రహీత) బకాయి వున్న ఋణమొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనారు. అందువలన ది.11-03-2022వ తేది నాటి డిమాండ్ నోటీసును సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఫైనాన్షియల్ అసెట్స్ యొక్క మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం (2002 యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు క్లుప్తంగా ది యాక్టు) సెక్షన్ 13(2) ప్రకారం అధీకృత అధికారి శ్రీ పోతురాజు రాంబాబు మరియు ఇతరులకు జారీ చేసియున్నారు. ది.11-03-2022 నాటికి **బకాయి రూ.6,50,269/- (అక్షరాల ఆరులక్షల యాభైవేల రెండువందల అరవైతొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు శ్రీ పోతురాజు రాంబాబు మరియు ఇతరులు డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించుటలో విఫలమైనారు. కావున ది.11-03-2022న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

డిమాండ్ నోటీసు ఇచ్చినప్పటికీ చెల్లింపు జరపడంలో శ్రీ పోతురాజు రాంబాబు మరియు ఇతరులు విఫలమైనందున చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తులను అన్ని చట్టపరమైన లాంఛనాలను పాటించిన తర్వాత **ది.25-08-2023**న అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనం చేసుకున్న ఆస్తులను అమ్మి బకాయి సొమ్ము క్రింద జమకట్టుటకు బ్యాంకుకు అధికారం కలదు.

అదే విధంగా ఈ దిగువ సంతకందారుడు తనఖా వుంచిన ఆస్తులను ఈ క్రింద ప్రతిపాదించిన ఆస్తిని ఎ. పబ్లిక్ నుండి టెండర్లు ఆహ్వానించటం ద్వారా లేదా బి. బహిరంగ వేలం నిర్వహించటం ద్వారా లేదా సి. ప్రైవేటు ఒప్పందం పద్ధతిలో జరుపబడును.

సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద సెక్యూరిటి ఇంటరెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 6(2) మరియు 8(6) క్రింద తిరిగి అమ్మకానికి ఉద్దేశిస్తూ 15 రోజుల ప్రకటన ఇవ్వవలసివుండగా ఈ ప్రకటన ఇవ్వడమైనది.

ది:24-10-2024 నాటికి బకాయి సొమ్ము రూ.8,24,123/- (అక్షరాల ఎనిమిదిలక్షల ఇరవైనాలుగువేల నూటఇరవైమూడు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ ఖర్చులు, ఇతర ఛార్జీలు మొదలగునవి. ఈ దిగువ సంతకందారుడు / అధీకృత అధికారి ఈ నోటీసును 15 రోజుల నోటీసుగా గమనించి 15 రోజుల తరువాత ఎప్పుడైననూ తనఖా వుంచిన ఆస్తిని అమ్ముటకు అధికారం కలిగివున్నారు.

ప్రతిపాదిత అమ్మకం **ది.19-11-2024, మంగళవారం మధ్యాహ్నం 2.00** గం॥లకు అమ్మకము / బిడ్ ద్వారా నిర్వహించబడుతుంది.

షెడ్యూలు ఆస్తులు మరియు సంబంధిత డాక్యుమెంట్లు / ఇసి మొదలైన వాటిని కొనుగోలుదారులు / బిడ్డర్లు తమ సొంత ఖర్చుపై ది:28-10-2024 నుండి ది:18-11-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 ల మధ్య సంప్రదించి తనిఖీ చేసుకోవచ్చును.

సెక్యూర్డు ఆస్తుల అమ్మకం కొరకు రిజర్వు ధర మరియు బయానా (ఇయండి) షెడ్యూలులో తెలిపిన విధంగా నిర్ణయించబడినవి.

టెండరు ఫారములను 1. బ్రాంచి మేనేజర్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కంకిపాడు, 2. చీఫ్ మేనేజర్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, హెడ్ ఆఫీస్ చిత్తూరు మరియు 3. రీజనల్ ఆఫీస్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, గుడివాడ ద్వారా పొందగలరు.

నిర్ణీత పద్ధతిలో ఇయండితో పాటు అవసరమైన అన్ని నిబంధనలకు లోబడి టెండరు / బిడ్‌లను సమర్పించుటకు చివరి తేది:19-11-2024 మ॥ 02.00 గం॥లోపు బ్రాంచి మేనేజర్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కంకిపాడు వారికి సమర్పించగలరు.

టెండర్లుతోపాటు డిడి/బిపిఒ/ఆర్‌టిజియస్/నెఫ్ట్/అకౌంట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మరియు ఆలస్యం కాకుండా ఇతర ఆమోద యోగ్యమైన మనీ ట్రాన్స్‌ఫర్ కలిగి ఉండవలెను. లేని పక్షంలో టెండరు అనర్హులుగా మార్చబడుతుంది.

ఆన్‌లైన్ మనీ ట్రాన్స్‌ఫర్ కోసం నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం/IFSC Code మొదలైనవి దిగువ విధంగా ఉంటాయి.

S.No.	Nodal Bank A/c No.	IFSC Code
1	92121278	SAGB0050142

సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా నిర్ధారణకు లోబడి అత్యధిక ఆఫర్/టెండరు/బిడ్ వేసిన వ్యక్తికి అమ్మకం సంక్రమింప చేయబడుతుంది. ఏ కారణం తెలుపకుండా బిడ్/టెండరును అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు అధీకృత అధికారి కలిగియున్నారు.

ఒకసారి వేలం పూర్తయితే, అత్యధిక ఆఫరు/టెండరు/బిడ్ వేసిన వ్యక్తి విజయవంతమైన బిడ్డరు బిడ్డు మొత్తములో 25% (ఇయండి తగ్గించగా) వెంటనే డిడి/బిపిఒ/ఆర్‌టిజియస్/నెఫ్ట్/అకౌంట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లేదా ఇతర ఆమోదయోగ్యమైన మనీ ట్రాన్స్‌ఫర్ పద్ధతి ద్వారా చెల్లించాలి. లేనట్లయితే చెల్లించిన బయానా మొత్తం జప్తు చేయబడుతుంది. మిగిలిన అమ్మకం ధరను అమ్మకం నిర్ధారించిన తేదీ నుంచి 15 రోజులలోగా వ్రాత పూర్వకంగా పొడిగించిన గడువులోగా చెల్లించాలి. నిర్ణీత/అంగీకరించిన సమయంలోగా మిగిలిన మొత్తం చెల్లించకపోతే, చెల్లించిన 25% మొత్తం కూడా జప్తుచేయబడుతుంది. ఈ విక్రయం సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా నిర్ధారణకు లోబడి ఉంటుంది.

అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై ఉంటుంది. తాకట్టు ఋణభారాలు చట్టబద్ధమైన ఋణాలు మొదలైన వాటికి సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు మరియు వారంటీలు బ్యాంకుచే ఇవ్వబడవు. సెక్యూర్డు క్రెడిటార్‌కు లభించే ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

షెడ్యూలు: అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి.

కృష్ణా జిల్లా, పెనమలూరు మండం, గోసాల గ్రామం, మాలపల్లి, సమీప డి.నెం.3-190, ఆర్‌యస్ నెం.63/1లోని 170 చ॥గు॥లలోని ఆర్‌సిసి రూఫ్ నివాస భవనమునకు హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పి. సక్కుబాయమ్మ గారి ఆస్థి.

రిజర్వు ధర: రూ.13.20 లక్షలు, ఇయండి: రూ.1.32 లక్షలు, ఆక్షన్ నిర్వహించు తేది & సమయం: 19-11-2024 మంగళవారం మ॥ గం॥ 03.30 ని॥లకు సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కంకిపాడు బ్రాంచి వద్ద నిర్వహించబడును. దీనికి సంబంధించి ఏవిధమైన బకాయిలు లేవు.

తనఖాదారు పేరు: శ్రీ పోతురాజు రాంబాబు. బిడ్ / టెండరు సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 19-11-2024 మంగళవారం మ॥ గం.02-00ల లోపు.

ప్రదేశం: గుడివాడ, తేది:24-10-2024 — అధీకృత అధికారి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్

కట్టా హేమసుందరరావుకు పరామర్శ

విశాలాంధ్ర-పెడన: రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకులు కట్టా హేమసుందరరావు కుమారుడైన శంకర్రావు(43) ఈనెల 25న అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఐ నాయకులు మంగళవారం పెడనలోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆయన కుమారుడు మృతికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, పెడన నియోజకవర్గం కార్యదర్శి పేరిశెట్టి ఉమా కాంతారావు, పట్టణ కార్యదర్శి తుమ్మ చిన్న కొండయ్య తదితరులు పరామర్శించారు.

జాతీయ చేనేత నాయకుల పరామర్శ

ఆలిండియా వీవర్స్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు పొట్టూరి మోహనరావు, గుంటూరు జిల్లా చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బత్తులగిరి, మంగళగిరి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు దొడ్డ ఈశ్వరరావు, మంగళగిరి చేనేత కార్మిక సంఘం కార్యదర్శి గజవల్లి వెంకటకృష్ణారావు, రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి చేనేత కార్మిక సంఘం నాయకులు పరామర్శించి ఆయన కుమారుని మృతికి సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులకు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల స్థితిగతులపై, నడవడికపై తల్లిదండ్రులు దృష్టిసారించాలని ప్రిన్సిపాల్ కే ఏ వి ఎస్ వి ప్రసాద శాస్త్రి సూచించారు. ఇంటర్మీడియట్ ఆదేశాలతో మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన ప్రధానాచార్యులు శాస్త్రిమాట్లాడుతూ తల్లిదండ్రుల సైతం విద్యార్థులపై తీసుకోవాల్సిన శ్రద్ధ గురించి పలు సూచనలు చేశారు. విద్యాశాఖ ఆదేశాలతో ప్రతిరోజుఉదయం అరగంట, సాయంత్రం గంట సేపు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వెనకబడిన విద్యార్థులను ఏ గ్రేడులోకి తీసుకురావడానికి చేస్తున్న కృషికి తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చేసిన ప్రసంగాల్లో విద్యార్థులకు, తల్లిదండ్రులకు పలు సూచనలు ఇచ్చారు.

గ్రంథాలయంలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-కంచికచర్ల: శాఖ గ్రంథాలయంలో ధన్వంతరి జయంతి సందర్భంగా పరిటాల ఆయుర్వేద హాస్పిటల్ వారి సహకారంతో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పరిటాల ఆయుర్వేద డాక్టర్ జె. పద్మజ ధన్వంతరి చిత్రపటానికి పూల మాల వేసి పాఠకులకు మరియు పేషెంట్స్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల యాధికారి అల్లూరు రామచంద్రుడు,పరిటాల యోగా మాస్టర్ ఎం.మాణిక్యాలరావు పాల్గొన్నారు.

విచక్షణా రహితంగా పురుగు మందులు వాడోద్దు : సుధారాణి

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రస్తుతం వరి పైరు పై చీడ పురుగుల ఉధృతి బట్టి మాత్రమే పురుగు మందులు వాడాలని విచక్షణ రహితంగా పురుగు మందులు వాడొద్దని ఘంటశాల, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా.డి.సుధారాణి అన్నారు. మంగళవారం గురజాడ కపిలేశ్వరపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంట కోత దశలో అపరాలు చల్లే సమయం లో విత్తన శుద్ధికి ఇమిడాక్లోప్రైడ్ కేజీ విత్తనాలకి 5 మి.మి.కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు.ఏఓ గణేష్ రెడ్డి మాట్లాడుతూ మినుము విత్తనాలు కావాల్సిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని తెలిపారు.

దేవదాసు మృతదేహానికి నివాళులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: శనగపాడులో మంగళవారం రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, శనగపాడు గ్రామానికి చెందిన బలవంతపు దేవదాసు మృతిచెందారు. ఆయన మృతదేహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెట్ క్యాప్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వేల్పుల రవికుమార్, ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్(చిన్న).వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సీపీ అధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది కంబాలపల్లి గోపి, మండల వైఎస్సీపీ ఎస్సీ సెల్ నాయకులు కత్తుల వెంకటేశ్వర్లు తదితరులు నివాళులర్పించారు.

కరెంటు రూపంలో ప్రజలపై భారం మోపిన సీఎం : జెడ్పీటీసీ వేల్పుల

విశాలాంధ్ర-కంచికచర్ల: కరెంటు పై అధిక చార్జీలు మోపి ఆ డబ్బులతో సూపర్ సిక్స్ లో భాగమైన మహిళ లకు ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వ దం దారుణమని మీడియాకు కంచికచర్ల జడ్పిటిసి వేల్పుల ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజ అందరి ఇళ్లల్లో వెలుగుల నింపే పండగ దీపావళి కానీ నేడు ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి రూపంలో కరెంటు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. అందులో భాగంగానే ఒక యూనిట్ కి రూ1.60 పైసలు పెంచి నెలకు 200 రూపాయలు చొప్పున ప్రభుత్వం ప్రజలు పై భారాన్ని మోపడం దారుణమని, అలాగే ఒక సంవత్సరానికి రూ 2400 రూపాయలను ప్రజలపై భారం మోపి ఆ డబ్బులతో మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితం అందిస్తున్నట్లు ప్రచారం రూ 2400 లకు ఇస్తామని ప్రకటించ డం శోచనీయమని ఎద్దేవా జేశారు. అధికార పార్టీ వారు అక్రమ ఇసుక రవాణా, అక్రమమద్యం వ్యాపారం పై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమం పై లేదని జెడ్ పి టి సి ధ్వజమెత్తారు.

వృత్తి నిబద్ధతే ఉద్యోగికి ఆభరణం

విశాలాంధ్ర -పమిడిముక్కల: తన వృత్తి యందు సమయపాలన నిబద్ధతే ఉద్యోగికి ఆభరణమని మాజీమంత్రి మరియు ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం తాడంకి ఉన్నత పాఠశాల లో రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్న నైనవరపు రాజు పదవీవిరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిన్నమనేని మాట్లాడుతూ రాజు తన 42 సంవత్సరాల సర్వీసు లో పలు విద్యాసంస్థల్లో ఉత్తమ సేవలందించి అధికారుల మన్ననలు పొందారని తెలిపారు.అనంతరం పాఠశాల సిబ్బంది రాజు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వైఎస్ఎన్ ప్రసాద్ సర్పంచ్ జంపాన ధనలక్ష్మి యంపిటిసి కె. శ్రీలక్ష్మి జంపాన రఘు ఉపాధ్యాయులు రవికుమార్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డికి వైసీపీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుంటున్న ఏపి వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్ నాగిరెడ్డిని వైసీపీ నేతలు మంగళవారం పరామర్శించారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని నాగిరెడ్డి స్వగృహంలో వైసిపి రాష్ట్ర నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి పరామర్శించి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు నాగిరెడ్డిను పరామర్శించేందుకు వచ్చామన్నారు. ఆయన వెంట మాజీ మంత్రులు మెరుగ నాగార్జున, అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, సింహాద్రి రమేష్, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ కన్వీనర్ దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పనిచేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు, అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో మున్సిపల్ ఆర్‌డి నాగనరసింహారావుతో టెలి కాన్ఫరెన్స్‌లో పట్టణంలోని పలు సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ పట్టణాన్ని సుందరవదంగా తీర్చిదిదేందుకు తీసుకోవలసి చర్యలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా తాగునీరు, శానిటేషన్‌లపై చర్చిడం జరిగిందన్నారు. అధికారులు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటు ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీరింగ్, డిఇలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్టీని పటిష్టపరిచేందుకే సభ్యత్వ నమోదు: చలసాని

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని పటిష్టపరిచేందుకు ఇచ్చిన పిలుపుమేరకు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదేశాలతో మండలంలోని వెంట్రప్రగడ, పెదపారుపూడి, వానపాముల, దోసపాడు, తదితర గ్రామాలలో ఆన్ లైన్ లో పార్టీ సభ్యత్వ నమోదు మంగళవారం చేయటం జరిగిందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం : ఎస్ఐ గణేష్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- సైబర్ క్రైమ్ లపై అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉంటే సైబర్ క్రైమ్ కు పాల్పడే స్కామర్లు నుండి సురక్షితంగా ఉండవచ్చని బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చేస్తూ స్కామర్లు అన్ని వయసుల వారిని లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతూ ఉంటారని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వారి బారిన పడకుండా తప్పించుకోవచ్చుఅని ఆయన అన్నారు. మోసగాళ్లు ట్రాయి సేవలు నిలిపివేస్తున్నట్లు తెలియజేస్తారని వాస్తవానికి ట్రాయి టెలిఫోన్ సేవలు నిలిపివేయదన్నారు, ఆ పని టెలికాం కంపెనీలు మాత్రమే చేస్తాయని విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. నిషిద్ధ వస్తువులతో కూడిన పార్సిల్స్ నిలిపివేయబడ్డాయని చెల్లింపుకు ఎవరైనా డిమాండ్ చేస్తే ఫోన్ డిస్కనెక్ట్ చేసి ఆ నంబర్ను అధికారులకు తెలియజేయాలన్నారు. ఇటీవల డిజిటల్ అరెస్టులు లేదా ఆన్లైన్ విచారణలు అని నేరగాళ్లు బెదిరిస్తున్నారని పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్లైన్ విచారణ గాని డిజిటల్ అరెస్టులు గాని చేయదని అందరు గ్రహించాలన్నారు. ఇవి కాక స్టాక్ పెట్టుబడి పై అధిక రాబడిస్తామని, మీ మీ పేర్లపై క్రెడిట్ కార్డ్స్ జారీ అయ్యాయని నమ్మబల్కుతూ మోసాలకు పాల్పడి మీ అకౌంట్లను హ్యాక్ చేస్తారు అన్నారు. వీటిపై జాగ్రత్తగా ఉండాలని, సులభమైన పనులకు పెద్ద రివార్డు ఇస్తామంటూ ప్రకటించే ఈజీ మనీ పథకాలన్నీ స్కామ్ లే అని అందరు గుర్తుంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియ చేశారు.

రెండో పంటగానూ వరి ఉండేలా చర్యలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : కార్యకర్తలకు అండగా నిలిచేది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. బందరు మండలం జి. పెదపట్నం, హెచ్. పెదపట్నం, కొత్తూరు గ్రామాలలో నాల్గొవ రోజు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గోపి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో 100 రూపాయలు పెట్టి సభ్యత్వం తీసుకుంటే రెండు సంవత్సరాల పాటు దాని కాలపరిమితి ఉంటుందని ఈ రెండు సంవత్సరాలలో సభ్యత్వం తీసుకున్న వ్యక్తి మరణిస్తే 5 లక్షలు మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు. అలాగే తక్షణ సాయం కింద మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో 2 లక్షలు ఉన్నా భీమాని 5 లక్షలకు పెంచి కార్యకర్తలపైన ఉన్నా ప్రేమని పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతల్లో చూపించారన్నారు. కేవలం 100/- రూపాయలతో 5 లక్షల భీమా కల్పించడం ఒక్క తెలుగుదేశానికి సాధ్యమైందన్నారు. పెదపట్నం, కానూరు గ్రామాల రైతులు వరి రెండో పంట ఉండేలా చర్యలు తీసుకోవాలని గోపు సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. దానికి ఆయన స్పందిస్తూ సమస్యను రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెబోయిన సత్యనారాయణ,క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి, యూనిట్ ఇంచార్జ్ మీనవల్లి నాగేశ్వరరావు,గడిదేశి రవి, దాసి విజయ్ కుమార్, బస్వాని ఏడుకొండలు, కాకర కాంతారావు, కొక్కిలిగడ్డ శ్రీను, వీరవల్లి శ్రీను, పసుపులేటి నాగరాజు, కొక్కిలిగడ్డ వీర్లంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కొమ్మోజు లోవ రాజు అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీ రింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించి నదని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ యాన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బేస్ట్ క్లౌడ్ ఎనేబుల్ట్ సర్వీస్ ఫర్ స్మార్ట్ అగ్రికల్చర్ మోనిటరింగ్ అండ్ డెసిషన్ మేకింగ్ సిస్టమ్' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూని వర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్, అసోసియేట్ డీన్-ఏఏఏ డాక్టర్ వి.విజయ రాఘవన్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన కొమ్మోజు లోవ రాజును వర్సిటీవైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

భావన బాపయ్య వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో సీనియర్ సీపీఐ నాయకులు కామ్రేడ్ భావన బాపయ్య 17వ వర్ధంతి సభ మంగళ వారం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి సుంకర వెంకటనారాయణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సభకు ఆవుల బసవ పున్నయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజక వర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ గ్రామంలో సీపీఐ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అని కొని యాడారు. గ్రామంలో సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తూ ఉండేవారన్నారు. పోరాట సమయంలో అనేకసార్లు జైలుకు కూడా వెళ్లారన్నారు. గ్రామంలో పార్టీ బలోపేతం కోసం తను చేసిన కృషి మరువలేనిదని వారు కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తుల అడుగు జాడల్లో యువ కమ్యూనిస్టులు నడవాలని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జవ్వాది సాంబశివ రావు, రాజారావు, చిట్టి, జాన్ సైదా, నాగాళ్ల వెంకట్రావు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులే లక్ష్యంగా లోకేష్ విదేశీ టూర్ : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఏపీకి పెట్టుబడులు రాబట్టటమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికాలో పర్యటిస్తున్నా రని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ అమెరికా పర్యటన అవిశ్రాంతంగా కొనసాగుతోందని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల, శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో పాటు అనేక ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యి, ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా నారా లోకేష్ కోరారన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు ఇలానే ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి అనేక పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొని రాగలిగారని, ఆయన కృషి తోనే నేడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించారని, త్వరలోనే అమరావతి కూడా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తయారుచేస్తారన్న నమ్మకం రాష్ట్ర ప్రజలకు ఉందన్నారు.

కార్మికుల సంఖ్యను పెంచాలి

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర జనాభాకు తగినట్లుగా మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచి నగర పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. తద్వారా పనిచేస్తున్న కార్మికులపై ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. స్థానిక బ్రాడీపేట శానిటరీ కార్యాలయం వద్ద కార్మి కులను ఉద్దేశించి మాల్యాద్రి ప్రసంగిం చారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పది పంచాయతీలు విలీనం చేసినప్పటికీ పారిశుద్ధ్య కార్మికులను పెంచలేదని, పర్మనెంట్ కార్మికులు రిటైర్డ్ అయిన వారి స్థానంలో ఖాళీలు అలాగే ఉంటున్నాయన్నారు. అలాగే ఆప్కాస్ వర్కర్లు చనిపోవడం, రిటైర్డ్ అయిన వారి స్థానంలో వారి వారసులను విధుల్లోకి తీసుకోవడం లేదని, ఆ ఖాళీలను పూర్తి చేయాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న బదిలీ కార్మికులను ఆప్కాస్‌లో పూర్తి స్థాయి వర్కర్లుగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొవిడ్ విపత్తు సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికులను విధుల్లోకి తిరిగి తీసుకో వాలని కోరారు. అలాగే సమ్మె కాల ంలో పనిచేసిన కార్మి కులకు సమ్మె కాలపు జీతాలు వెంటనే చెల్లించాలని అన్నారు. పర్మినెంట్ కార్మికులకు పీఆర్సీ, పెండింగ్ ఇంక్రి మెంట్లను వెంటనే చేయాలని, కార్మి కుల జీతాల పెంపుదలకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బాలయ్య, రాజా, నారా యణ, మహేంద్ర, నవమ్మ, పాల్గొన్నారు.

ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో 'పక్షవాతం'పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరు వారి జీవిత కాలంలో స్ట్రోక్ బారిన పడుతున్నారని ప్రముఖ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ కుమార వేలు పేర్కొన్నారు. వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ అంచనాలతో రెండవ అతి పెద్ద మృత్యుకారకమైన స్ట్రోక్ పట్ల ప్రజలకు అవగాహన కలిగించడానికి 'బి గ్రేటర్ దేన్ స్ట్రోక్' అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ పిలుపు మేరకు పక్షవాతంపై ప్రజలకు అవగాహన కలిగించడానికి అక్టోబర్ 29వ తేదీని స్ట్రోక్ డే గా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ కుమార వేలు మాట్లాడుతూ స్ట్రోక్ అంటే పక్షవాతం అని, ఇవి ఇష్మిమిక్ స్ట్రోక్, హెమరేజిక్ స్ట్రోక్ అనే రెండు రకాలు ఉంటాయన్నారు. ఇష్మిమిక్ స్ట్రోక్ అంటే మెదడు రక్త నాళాల్లో గడ్డలు ఏర్పడటం వలన సంభవించే పక్షవాతాన్ని ఇష్మిమిక్ స్ట్రోక్ అని, ఈ రకం పక్షవాతం 85 శాతం మందికి వస్తుందని, మిగిలిన 15 శాతం మెదడు రక్త నాళాలు చిట్లడం వలన సంభవించే పక్షవాతం హెమరేజిక్ స్ట్రోక్ అంటారన్నారు. మొదటి నాలుగున్నర గంటల్లో హాస్పటల్‌కు వచ్చినట్లయితే ఇష్మిమిక్ స్ట్రోక్‌ను నయం చేయవచ్చని, అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం పక్షవాతానికి ప్రధాన కారణాలుగా సరైన ఆహారం, నిరంతరం వ్యాయామం, ధూమపానం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం ద్వారా పక్షవాతం రాకుండా నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో బిజినెస్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి, న్యూరాలజిస్ట్ డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-తెనాలి : నేడు (బుధవారం) బాలాజీ రావుపేట, తెనాలి రైల్వేస్టేషన్ నుండి ఓవర్ బ్రిడ్జి వరకు విద్యుత్ లైన్లు మరమత్తు చేయుచున్నందున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏపిసిపిడిసియల్ డి2- తెనాలి అసిస్టెంట్ ఇంజనీర్ యం.లక్ష్మీనారాయణ తెలి పారు. వినియోగదారులు డిపార్ట్‌మెంట్ వారికి సహకరించ వలసిందిగా మనవి చేశారు.

పురపాలక సంఘ సాధారణ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ కౌన్సిల్ హాలులో మంగళ వారం సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ చినరావూరు పార్కులో సమస్యలు ఎక్కువయ్యాయని, ఇటీవల మంత్రి నాదెండ్ల మనోహర్ పార్కును పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సూచించినప్పటికి ఆ దిశగా అడుగులు పడలేదని అన్నారు. ఆహ్లాదం కోసం వచ్చే పట్టణ వాసులకు మౌళిక వసతులు కల్పించకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో లోపాలున్న మాట వాస్తవమని, దానిని ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. నెలలోపు ఇంజనీరింగ విభాగంలో మార్పు తెస్తామని ప్రకటించారు. వైసీపీ కౌన్సిలర్ మొఘల్ అహ్మద్ మాట్లాడుతూ రైల్వేస్టేషన్ రోడ్డులోని మున్సిపల్ టాయిలెట్స్ అధ్వానంగా ఉన్నాయని, వాటిని ఎందుకు బాగుచేయడం లేదని ప్రశ్నించారు. వాటిని బాగు చేయిస్తామని మరోసారి ఫిర్యాదులు రాకుండా చూస్తామని ఆరోగ్యాధికారిణి డాక్టర్ హెలెన్ నిర్మల అన్నారు. తెనాలి పట్టణంలో రోడ్డులు గుంత లుపడి ప్రమాదకరంగా మారాయని, కనీసం వాటికి ప్యాచ్ వర్కులు కూడా చేయించడంలేదని వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఛైర్‌పర్సన్ అత్తోట నాగవేణి, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన వల్లభనేని

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ తాడేపల్లి పట్టణ పార్టీ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. వెంకట్రావు మాట్లాడుతూ రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం, రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద భీమాను రూ.5 లక్షలకు పెంచారని తెలిపారు. 25 వేల సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, ఇట్టా భాస్కర్, కొర్రాపాటి విజయ్ కుమార్, శివప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత ద్విచక్ర వాహనం దగ్ధం

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని మాదినపాడు గ్రామంలో టీడీపీ మైనార్టీ విభాగానికి చెందిన నాయకుడు షేక్ సైదావలీ ద్విచక్ర వాహనాన్ని మంగళ వారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. బయట ఇంటి ముందు పెట్టిన తన వాహనాన్ని పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలు రావడాన్ని గుర్తించిన స్థానికులతో పాటు ఇంట్లో వాళ్ళు కూడా లేచి భయాందోళనకు గురయ్యారు. వెంటనే నీళ్ళు పోసి మంటలను ఆర్పే శారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు షేక్ సైదావలీ చెప్పారు.

టాపాసులు విక్రయాలకు లైసెన్స్ తప్పనిసరి

విశాలాంధ్ర-దుర్గి : దీపావళి పండుగ సందర్భంగా మండలంలో టపాసుల దుకాణాలు పెట్టుకోనదలచిన వ్యాపారులు కమర్షియల్ డిపార్టుమెంట్ అధికారులు నుంచి క్యాజువల్ ట్యాక్స్, పేపర్ రిజిస్ట్రే షన్ చేయించుకుని, జీఎస్టీ కట్టిన చలానా నకళ్లతో తహశీల్దార్ కార్యాలయంలో ఆర్జీ దాఖలు పర్చి తాత్కాలిక లైసెన్స్ పొందాలని, లైసెన్స్ పొందకుండా టపాసుల దుకాణం పెట్టిన యెడల అట్టి వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతుల కోసం ఐదుగురు వ్యాపారులు వచ్చినట్లు తహశీల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్.సుధీర్ కుమార్ ఉన్నారు.

సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో ప్రతి పంట వేసిన రైతులు సీసీఐ కేంద్రాలను(ప్రభుత్వం అనుమతి పొందిన ప్రతి మిల్లులు) సద్విని యోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వై.అమీర్‌రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. మండలంలో 8627 ఎకరాల్లో ప్రతి పంట సాగు చేయడం జరిగిందని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఒక క్వింటా రూ.7521ల మద్దతు ధరకు ప్రతి పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని, ప్రతి అమ్ముకోవల్సిన వారు రైతు సేవా కేంద్రాలను సందర్శించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ అనుసంధానమై ఉండాలని, ప్రత్తిని సాధ్యమైనంత వరకు లూజు లేదా గోన్ని సంచులలో తీసుకెళ్లాలని, తేమశాతం 8 నుంచి 12 మధ్య ఉండాలని, 5 రోజుల కాలపరిమితిలో నగదు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలను రైతులు పాటించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డీఈఓను కలిసిన ప్రభుత్వ పాఠ్య పుస్తకాల జిల్లా మేనేజర్ వజ్ర బాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల మేనేజర్ వి.వజ్ర బాబు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుకను డీఈఓ కార్యాలయంలో మంగళవారం కలిసి శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లా డుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠ్య పుస్తకాల మేనేజర్ వజ్ర బాబు మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనల మేరకు సకాలంలో ప్రతి పాఠశాలకు పాఠ్యపుస్తకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠ్యపుస్తక కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఈవీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 67-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, ప్రాంతీయ కార్యాలయం: డి.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, ఎస్బీఐ ఎదుట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్)**కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") **"ఎచ్చట ఉన్నది ఉన్నట్లు & ఏముంటే అది ప్రాతిపదిక"**పై విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: **www.bankeauctions.com**లో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

వ. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	మొత్తం బకాయి	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1) శ్రీ అమర్‌నాథ్ తన్నీరు, 2. శ్రీమతి దేవి తన్నీరు, భర్త పోతురాజు, ఆర్/ఓ. ఎడవల్లి గ్రామం, చిలకలూరిపేట మండలం, గుంటూరు, ఏపి-522616 **లోన్ నం.AP/VWD/VJDA/A000000378.**	29/04/2024 రూ.9,71,329	21-10-2024 నాటికి రూ.10,84,098	23-07-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.14,65,200/- ఇఎండి మొత్తం: రూ.1,46,520	20-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 29-11-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 30-11-2024ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: అన్ని అనుభవ హక్కులతో గుంటూరు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మండలం, యడవల్లి గ్రామం, యడవల్లి గ్రామ పంచాయతీ ఏరియాలో ఆర్.ఎస్.నం.244లో ఉన్న 280 చదరపు గజాలు లేదా 239.12 చదరపు మీటర్ల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: తన్నీరు అమర్‌నాథ్‌కు చెందిన ఆస్తి, దక్షిణం: బజార్, పడమర: తన్నీరు రాములుకు చెందిన ఆస్తి, ఉత్తరం: బొప్పూడి రామనాథం ఆస్తి.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPVWDVJDAA378 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
2.	1) శ్రీ శ్రీసుహాస్ మునుగోటి తండ్రి శ్రీ విద్యాసాగర్ మునుగోటి, 2. శ్రీ విద్యాసాగర్ మునుగోటి, తండ్రి తిరుపతి రాయుడు, 3. శ్రీమతి లీలావతి మునుగోటి, ఆర్/ఓ. ఫ్లాట్ నం.308, ఎ బ్లాక్ సంస్కృతి, అమరావతి రోడ్డు, గుంటూరు, ఏపి -522034 **లోన్ నం.AP/VWD/IBPT/A000000134**	24/04/2024 రూ.43,14,113/-	మొత్తం బకాయి 27-10-2024 నాటికి రూ.47,66,332	23-07-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.51,28,800/- ఇఎండి మొత్తం: రూ.5,12,880	20-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 29-11-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 30-11-2024ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో, గుంటూరు నగరం, నల్లపాడు రోడ్డు, నల్లపాడు గ్రామంలోని ఏపి హౌసింగ్ బోర్డు కాలనీ, డి.నం.లు 159,160,168, 173 &174, దానిలె 108 చదరపు గజాల విస్తీర్ణం. అసెస్‌మెంట్ నం. 1021122358, డోర్ నం.26-46-137ఎల్ ఎల్‌ఐజి హౌస్ నం.137 భవనం హద్దులు: తూర్పు: ఎల్‌ఐజి హౌస్ నం. 138 ఆస్తి, దక్షిణం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఎల్‌ఐజి హౌస్ నం. 136 ఆస్తి, ఉత్తరం: ప్రైవేట్ ఆస్తి. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని సదుపాయాలు మరియు అందులో తత్సంబంధ హక్కులతో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి మరియు మొదటి అంతస్తు ఏసిసి షీట్ ఇంటితో 108 చ.గజాలు లేదా 90-58 చ.మీ. మీటర్ల స్థలం.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPVWDIBPTA134 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
3	1) శ్రీ సుభాని షేక్, 2. శ్రీమతి కరీమున్ షేక్, భర్త సుభాని ఆర్/ఓ. డి.నం. 35-296, 25 వార్డ్, పురుషోత్తపట్నం, హైస్కూల్ దగ్గర, మెయిన్ రోడ్డు, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా-ఏపి-522616 **లోన్ నం.AP/GNT/GNTR/A000000070**	30/04/2024 రూ.8,04,391/-	మొత్తం బకాయి 24-10-2024 నాటికి రూ.926168	23-07-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.17,42,664/- ఇఎండి మొత్తం: రూ.1,74,266	20-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 29-11-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 30-11-2024ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: అన్ని అనుభవ హక్కులతోపాటు పల్నాడు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఎస్ఆర్ఓ, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, పురుషోత్తపట్నం, బ్లాక్ నం.35, కొత్త అసెస్‌మెంట్ నం. 1020001380, పాత అసెస్ మెంట్ నం.21206, డోర్ నం.35/296, సర్వే నం.234లో ఉన్న 145.2 చదరపు గజాలు లేదా 122.05 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 750 చదరపు అడుగుల లో నిర్మించిన ఆర్.సి.సి. భవనం మరియు భూమి యొక్క ఆస్తి మొత్తం. హద్దులు: తూర్పు: షేక్ జాన్‌వలి స్థలం-16 అ॥లు, పడమర: మున్సిపల్ బజార్-16 అ॥లు, ఉత్తరం: మొగల్ హాజీబుల్లాకు చెందిన స్థలం-81.9 అ॥లు, దక్షిణం: మొగల్ షంషాద్ బేగంకు చెందిన ఇల్లు-81.9 అ॥లు, రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నం.13653/2022, తేదీ: 20.06.2022, ఎస్ఆర్ఓ నరసరావుపేట.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPGNTGNTRA70 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
4	1) పుల్లగూర శేఖర్, 2. శ్రీ పుల్లగూర ఆనందరావు, 3. శ్రీమతి పుల్లగూర అంజలి, ఆర్/ఓ. 2-58-1, ఎస్‌సి కాలనీ, మెయిన్‌రోడ్డు వాటర్ ట్యాంక్, చందావరం గ్రామం, నరసరావుపేట, ఏపి-522549. **లోన్ నం.AP/GNT/GNTR/A000000090**	30/04/2024 రూ.8,24,378/-	మొత్తం బకాయి 27-10-2024 నాటికి రూ.9,10,702	23-07-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.19,11,804/- ఇఎండి మొత్తం: రూ.1,91,180	20-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 29-11-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 30-11-2024ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: గుంటూరు జిల్లా ప్రస్తుతం పల్నాడు జిల్లాలో ఉంది, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా., నాదెండ్ల మండలం, చందవరం గ్రామపంచాయతీ ప్రాంతం, చందవరం గ్రామం, డి.నం. 165... ఇందులో ఎసి. 1.33 సెంట్లు విస్తీర్ణం, అందులో ఎసి 0.05 సెంట్లు లేదా 242 చదరపు గజాలు లేదా 202.312 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో పాక్షికంగా పూర్తయిన ఆర్‌సిసి దాబా ఇల్లు. హద్దులు: తూర్పు : గారపాటి కోటి స్వామికి చెందిన ఇల్లు- 66 అ॥లు, పడమర : పంచాయతీ బజార్-66 అ॥లు, ఉత్తరం: గారపాటి లక్ష్మయ్యకు చెందిన ఇల్లు - 33 అ॥లు, దక్షిణం: సుదర్శనం నాగేశ్వరమ్మకు చెందిన ఇల్లు -33 అ॥లు.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPGNTGNTRA90ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
5	1) శ్రీ కరీంబేగ్, 2. శ్రీ హాజీబేగ్, 3. శ్రీ అహ్మద్ బేగ్, 4. శ్రీ నాసిర్ బేగ్ ఆర్/ఓ. హెచ్.నం.1-283, నైజాంపేట, గుడివాడ, గుడివాడ, ఆంధ్రప్రదేశ్-521301. **లోన్ నం.AP/HDB/HYDB/A000000013**	11/07/2024 రూ.22,30,355/-	మొత్తం బకాయి 24-10-2024 నాటికి రూ.27,38,902	24-09-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.56,27,280 ఇఎండి మొత్తం: రూ.5,62,728	20-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 29-11-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 30-11-2024ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: ఐటెమ్ నం: 1: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గుడివాడ 1వ వార్డు నందు 262 చదరపు గజాలు లేదా 65.1/2 చదరపు గజాలు లేదా 54.76 చదరపు మీటర్లు, డోర్ నం.1/283, ఆర్.ఎస్.నం.88 భాగం, అసెస్‌మెంట్ నం.1068002262 ఆధారంగా ఉన్న స్థలం/ఇల్లు ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఇ షెడ్యూలు ఆస్తి, దక్షిణం: అమరున్నీసా ఆస్తి, పడమర: సి షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. ఐటెమ్ నం: 2 : కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గుడివాడ 1వ వార్డు నందు 262 చదరపు గజాలు లేదా 65.1/2 చదరపు గజాలు లేదా 54.76 చదరపు మీటర్లు, డోర్ నం.1/283, ఆర్.ఎస్.నం.88 భాగం, అసెస్‌మెంట్ నం.1068002262 ఆధారంగా ఉన్న స్థలం/ఇల్లు ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఇ షెడ్యూలు ఆస్తి, దక్షిణం: అమరున్నీసా ఆస్తి, పడమర: సి షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. ఐటెమ్ నం: 3 : కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గుడివాడ 1వ వార్డు నందు 262 చదరపు గజాలు లేదా 65.1/2 చదరపు గజాలు లేదా 54.76 చదరపు మీటర్లు, డోర్ నం.1/283, ఆర్.ఎస్.నం.88 భాగం, అసెస్‌మెంట్ నం.1068002262 ఆధారంగా ఉన్న స్థలం/ఇల్లు ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: అమరున్నీసా ఆస్తి, పడమర: డి షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. ఐటెమ్ నం: 4 : కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గుడివాడ 1వ వార్డు నందు 262 చదరపు గజాలు లేదా 65.1/2 చదరపు గజాలు లేదా 54.76 చదరపు మీటర్లు, డోర్ నం.1/283, ఆర్.ఎస్.నం.88 భాగం, అసెస్‌మెంట్ నం.1068002262 ఆధారంగా ఉన్న స్థలం/ఇల్లు ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: డి షెడ్యూలు ఆస్తి, దక్షిణం: అమరున్నీసా ఆస్తి, పడమర: బి షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPHDBHYDBA013 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
6	1) శ్రీ సాకాల శ్రీహరి, 2. శ్రీ సాంబశివరావు సాకాల 3. శ్రీమతి సాకాల రవికుమార్, ఆర్/ఓ.డోర్ నం.3-208, నాగారంపేట గూడూరు, కృష్ణా జిల్లా, ఏపి-521149 **లోన్ నం.AP/VWD/BENZ/A000000022 & AP/VWD/BENZ/A000000593**	15/04/2024 రూ.14,77,941/-	మొత్తం బకాయి 24-10-2024 నాటికి రూ.16,61,019	22-08-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.41,68,060 ఇఎండి మొత్తం: రూ.4,16,806	20-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 29-11-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 30-11-2024ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం ఎస్ఆర్ఓ పరిధి, గూడూరు గ్రామం & గ్రామ పంచాయతీ, హరిజనవాడ, బ్లాక్ నం.3, పాత బ్లాక్ నం.6, డి.నం.3/208, ఆర్.ఎస్. నం.443/2 వద్ద ఉన్న 234.2/9 చదరపు గజాలు లేదా 196.49 చదరపు మీటర్ల విస్తీర్ణం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఆత్మూరి నాగేశ్వరరావుకు చెందిన భూమి మరియు ఇల్లు, పడమర: గొంతుపల్లి ముసలయ్యకు చెందిన భూమి, ఉత్తరం: నిమ్మగడ్డ వెంకటరత్నంకు చెందిన భూమి, దక్షిణం: రాజా వీధి.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPVWDBENZA22 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					

ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు: 1. ఆస్తి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏదైతో ఉందో అది & రికోర్స్ జోస్ లేని ప్రాతిపదికపై" విక్రయించబడును. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / ఆస్తుల వివరాలు (అనగా. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా విస్మరించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీగా కాదు. వాస్తవంగా ఉన్న విస్తీర్ణం& కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3.సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా జారీ చేయబడిన ఇ-వేలం విక్రయ నోటీసు.. సాధారణ ప్రజానీకానికి బిడ్‌లను సమర్పించుమని కోరుతూ ఆహ్వానం. ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు పరిగణించబడదు. సెక్యూర్డ్‌క్రెడిటార్ వద్ద దస్తావేజుల నకళ్లను పరిశీలించాలి, బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / ఆస్తిపై ప్రభావం చూపే బకాయిల ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని ఆసక్తిగల బిడ్డర్లకు సూచించడమైనది. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే ఉంటుంది లేదా వేలం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ M/sC1 IndiaPrivate Limited, వారు ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి, సమన్వయం చేస్తారు. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సొంత సిస్టమ్ స్తంభించడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. ఇ-వేలం వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం ఉద్దేశిత బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదించు నెం. 7291981124, 25 26), సహాయ ఇ-మెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ, మొబైల్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.comను సంప్రదించవచ్చును. 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనే బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.com లో తమ పేరును నమోదు చేసుకుని వినియోగదారు ఐడీ/పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుంచి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించడమైనది. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధర లో 10శాతం (పైన పేర్కొన్నది) ఉండే రీఫండ్ చేయదగిన ఎర్నెస్ట్ మనీడిపాజిట్ (ఇఎండి)ని డిపాజిట్ (పైన పేర్కొన్నది) చేయాలి. డిమాండ్‌డ్రాఫ్ట్/నెఫ్ట్/ఆర్‌టీజీఎస్ ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట 29-11-2024 వరకు లేదా అంతకు ముందుగా చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు సీలు వేసిన కవర్‌లో ఇఎండి కోసం తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సరిగా పూర్తి బిడ్ ఫారం (https://www.bankeauctions.com లో అందుబాటులో ఉన్న ఫార్మాట్)ను అధీకృత అధికారి హెచ్‌హెచ్‌ఎఫ్ రీజనల్ ఆఫీస్, డోర్ నం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ మెయిన్‌రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు 29-ఆగస్టు-2022 సాయంత్రం 05:00 గంటల వరకు పంపవచ్చును. సీలు వేసిన కవర్‌పై "పైన పేర్కొన్నట్లుగా ఆస్తి కొరకు రుణ ఖాతా సంఖ్యలో ఇ-వేలం వేలంలో పాల్గొనడానికి బిడ్" అని రాయవలెను. 10. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్ M/SC1India Pvt Ltd కి ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి ఇఎండితో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల (పైన పేర్కొన్న రిజర్వు ధర కంటే ఎక్కువ ధరను కోట్ చేసి, సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు పేర్కొన్న ఇఎండిని చెల్లించిన వారు) వివరాలను నిర్ధారిస్తారు. 11. అర్హత పొందిన బిడ్డర్‌ల మధ్య అర్హత పొందిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో ప్రతిసారీ "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారీ ఇ-వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 12.ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి వేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే వేసినవిగా పరిగణించబడతాయి. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడేందుకు తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, ప్రాంతీయ కార్యాలయం నం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - ఆఫీస్, డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా. విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-520008 మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. 14.విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున బిడ్ మొత్తంలో 25% (ఇఎండితో సహా) డిపాజిట్ చేయాలి మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి/పే ఆర్డర్/నెఫ్ట్/ఆర్టీజీఎస్/చెక్ ద్వారా చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలం అయినట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండీతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది.16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం, బిడ్ మొత్తంలోని మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి రాతపూర్వకంగా మరింత సమయాన్ని మంజూరు చేయవచ్చు. 17.విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టీడిఎస్ చెల్లించాలి (విక్రయానికి వచ్చిన ఆదాయంలో) మరియు అధీకృత అధికారికి టీడిఎస్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి మరియు అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి సరిపోతుందని భావించి పొడిగించిన ఇతర సమయంలో ఇఎండి సర్దుబాటు చేయడం ద్వారా అమ్మకపు ధర మొత్తాన్ని (1% టీడిఎస్ తగ్గింపు తర్వాత) చెల్లించాలి. విఫలమైతే ధరావత్తు సొమ్ము డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) విక్రయ ధృవీకరణపత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధ బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, ఆపై అన్నిపన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తరువాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా ఆథరైజ్ ఆఫీసర్ ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఏ కారణం చెప్పకుండానే ఈ-వేలం విక్రయ ప్రక్రియలను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. ఒకవేళ ఇ-వేలం విక్రయాల షెడ్యూల్‌ను షెడ్యూల్ చేసిన విక్రయ తేదీ నుండి 30 రోజులలోపు తదుపరి తేదీకి వాయిదా వేసినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది, ప్రశ్నించడానికి వీలులేనిది. 23. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లందరూ ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ ఎం.రామకృష్ణమూర్తి (సిపిఎల్), మొబైల్ నం: 9515154512 సంప్రదించవచ్చును. 25. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, యొక్క నిబంధన 8(6)కు అనుగుణంగా పైన పేర్కొన్న తేదీ, సమయంలో వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి, రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రకటన 30 (ముప్పై) రోజులుగా నోటీసుగా భావించవలెను.

ప్రదేశము: విజయవాడ, తేదీ: 29-10-2024

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/జాగ్రత్తలు: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ వేయడాన్ని బిడ్డర్లు వారి సొంత శ్రద్ధతో నివారించుకోవాలి. బిడ్డర్‌కు సంబంధించి ఏదైనా లోపాలు/వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వంటివి ఉన్నట్లయితే హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/విద్యుత్ సరఫరా బ్యాకప్ వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఇంకా ఏమైనా చేసుకోవాలని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

భగవాన్ ధన్వంతరి జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గోరంట్ల ఇన్నర్ రింగ్‌రోడ్డు భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక ఉన్న శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ నందు ఆయుర్వేద వైద్యానికి మూలపురుషుడైన భగవాన్ ధన్వంతరి జయంతి వేడుకలు ఆయుర్వేద అండ్ కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ ధన్వంతరి విగ్రహానికి పూలాభిషేకం నిర్వహించారు. అనంతరం డాక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులకు, ఆధునిక వైద్య సేవల పట్ల ఆదరణ పెరిగిందన్నారు. అదేవిధంగా ప్రాచీన వైద్యమైన ఆయుర్వేద వైద్య సేవలకు అనూహ్య స్పందన వస్తున్నట్లు చెప్పారు. ఈ వేదాలలో ఒకటైన ఆధర్వణ వేదానికి ఉపవేదం-ఆయుర్వేదం క్రీ.పూ 5వేల సంవత్సరాల ముందే అవతరించిందన్నారు. ఈ ఆయుర్వేద నందు ఆరోగ్యానికి ఎంతో ప్రాముఖ్యత ఇవ్వబడిందని పేర్కొన్నారు.

డాక్టర్ యశస్వి రమణకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (జీజీహెచ్ బ్రాంచ్) గుంటూరు అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి, ఏపీ ఎంఈయూ రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్యలు గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ యశస్వి రమణను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోట మాల్యాద్రి, వడ్డె బాలయ్య మాట్లాడుతూ ఎన్నో అనారోగ్య సమస్యలతో జీజీహెచ్‌కు వచ్చే రోగులకు మంచి నాణ్యమైన వైద్యం అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ యశస్వి రమణకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బ్రాంచి ఉపాధ్యక్షులు వి.నాగరాజు, బి.రాంబాబు, సహాయ కార్యదర్శి బి.కుమార్ రాజా, సీహెచ్.కృష్ణ, ఆర్.కోటేశ్వరరావు, ఈసీ మెంబర్స్ పి.ఏడుకొండలు, బీజే బాలాజీ, కె.శ్రీనివాసరావు, షేక్.రఫీ, కంభం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

31న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుందాం

- జిల్లా నాయకులు పుప్పాల

విశాలాంధ్ర-పొన్నూరు : ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 31 ఘనంగా జరుపుకోవాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. పొన్నూరు సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ నాటికి ఏఐటీయూసీ ఆవిర్భవించి 105 సంవత్సరాలు అవుతుందన్నారు. ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు 31న వాడ వాడల జెండాలు ఎగరవేసి పండుగ వాతావరణ సృష్టించాలని పిలుపునిచ్చారు. ఇసుక కోసం దరఖాస్తు చేసుకున్న 24 గంటలలో గృహ యజమానులకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మిక్కిలి జాన్, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రామారావు, శ్రీనివాసరావు, సుభాని, భరత్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

విశాలాంధ్ర-తాడికొండ : చికిత్స పొందుతూ యువకుని మృతి చెందిన సంఘటన. తాడికొండ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కంతేరు గ్రామానికి చెందిన ఆలా వెంకటేశ్వర్లు(23) అనే వ్యక్తి నిత్యం కడుపులో నొప్పితో బాధపడుతున్నాడు.మందులు వాడుకుంటున్నారు. అయినా నొప్పి తగ్గకపోవడంతో ఈ నెల 18న గడ్డి మందు తాగాడు. గుంటూరు నగరంలోని ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. తండ్రి శ్రీనివాసరావు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వద్ద ఆర్టీసీ బస్సు బాటసారిని ఢీకొట్టింది. ఈ ఘటనలో బాటసారి అక్కడి కక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం మధ్యాహ్నం కాలేజీ ఎదురు రసూల్ పేట వద్ద బత్తుల నాగరాజు అనే వ్యక్తి రోడ్డు మార్గంలో నడుచుకుంటూ వెళుతున్న సందర్భంలో గుంటూరు నుంచి మాచర్ల వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొనగా తలకి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. శవ పంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. పిడుగురాళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవినీతి రహిత సమాజం కోసం ఏఐవైఎఫ్ కృషి చేస్తుంది

ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సీపీఐ సుభాని

విశాలాంధ్ర - వినుకొండ : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పోరాటాలకు పదును పెట్టాలని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సీపీఐ సుభాని పిలుపునిచ్చారు. వినుకొండ నియోజకవర్గం ఏఐవైఎఫ్ నిర్మాణ మహా సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ తెల్లదొరలను గడగడలాడించి తరిమికొట్టిన చరిత్ర ఆంధ్ర రాష్ట్ర యువజన సమాఖ్యకు ఉన్నదని, 1959 మే మూడో తేదీన ఆవిర్భ వించిన అఖిల భారత యువజన సమాఖ్య 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని ఉద్యమించి సాధిం చిన చరిత్ర ఏఐవైఎఫ్ ది అని కొనియాడారు. అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతం అనే నినాదంతో అవినీతి మీద ఉద్యమిస్తున్న ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్ అని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ కోసం ఏఐవైఎఫ్ పోరాటం చేస్తున్నదని, దీనికోసం గత సంవత్సరం దేశంలోని యువతను కలుపుకొని ఢిల్లీ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహిం చార న్నారు. ఆంధ్రప్రదేశ్ వాలంటీర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి జంగాల చైతన్య మాట్లాడుతూ వాలంటీర్ల కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు రూపొందిం చడం జరుగుతుందని, దీనిలో భాగంగానే నవంబర్ 9వ తేదీన విజయవాడలో రాష్ట్రంలో ఉన్నటువంటి వాలంటీర్ల సమస్యల మీద సదస్సు నిర్వహించడం జరుగుతున్నదని ఆ సదస్సుకు అత్యధిక సంఖ్యలో వాలంటీర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఏఐవైఎఫ్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దండబోయిన వెంకట అజయ్, కార్యదర్శిగా తంగిరాల రమేష్, ఉపాధ్యక్షులుగా నల్లపూతుల శ్రీను, దారి వేముల మరియ బాబు, సహాయ కార్యదర్శులుగా మర్రిపూడి అంజమ్మ, షేక్ సుభాని, కోశాధి కారిగా పిడతల పున్నమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బూదాల మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు పటాన్ లాల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదరహిత రోడ్లు అందించటమే ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సౌఖ్య, ప్రమాద రహిత రోడ్లు అందించడమేకూటమి ప్రభుత్వం లక్ష్యమని వినుకొండ టీడీపీ పార్టీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా అన్ని రోడ్లకు మరమ్మ తులు, కొత్తవాటి నిర్మాణం చేపడతా మన్నారు. మంగళవారం వినుకొండ-కారంపూడి-మాచర్ల రహదారి మరమ్మతు పనులను ఆయన ప్రారంభించారు. వైసీపీ పాలనలో భారీ గుంతలతో అధ్వా న్నంగా మారిన రహదారికి రూ.కోటి తో మరమ్మతులు చేపట్టారు. వినుకొండ నుంచి మాచర్ల వరకు ఈ పనులు చేపట్టనున్నారు. విష్ణుకుండి నగర్ వద్ద గుంతలపై ఎమ్మెల్యే జీవీ, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికా ర్జునరావు పాల్గొని కంకర పోసి మరమ్మతు పనులు ప్రారంభి ంచారు. ఎమ్మెల్యే జీవీ ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మ తులకు ఇప్పటికే సీఎం చంద్రబాబు రూ.600 కోట్లు మంజూరు చేశారన్నారు. అవసరమైతే మరో రూ. 300 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వాటికి అదనంగా సమగ్ర గ్రామీణా భివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమం కింద రూ.4,500 కోట్లతో 30 వేలకుపైగా పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 500ఎకిలోమీటర్ల తారురోడ్లకు మరమ్మతుల పనులు, 3వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 25%ఎ %వేల గోకు లాలు, 10 వేల వాన నీటి సంరక్షణ కందకాల పనులు ఒకే సారి ప్రారంభించుకు న్నామని తెలిపారు. పట్టణ టీడీపీ పార్టీ అధ్యక్షులు పఠాన్ అయ్యుబ్‌ఖాన్, టీడీపీ నాయకులు పత్తి పూర్ణ చంద్రరావు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర - ఈపూరు : మండల పరిధిలోని ముప్పాళ్ళ గ్రామంలో చెరువు భూములు కబ్జాకు గురయ్యాయని సీపీఐ మండల పార్టీ నాయకులు ఊట్ల రామారావు, సూరే అప్పారావులుఆరోపించారు. ముప్పాళ్ళ గ్రామంలో ఆక్రమణకు గురైన చాయమ్మ చెరువును సీపీఐ నాయకులు మంగళవారం సందర్శిం చారు. ఊట్ల రామారావు, సూరే అప్పారావులు మాట్లాడుతూ చాయమ్మ చెరువు 12 ఎకరాల్లో ఉండేదని, ప్రస్తుతము ఇష్టాను సారం ఆక్రమ ణలు జరిగాయని, ఇప్పుడు కేవలం చెరువు 4 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే ఉందని ఆరోపించారు. రెవిన్యూ అధికారులు ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోవటంతో ఈ దుస్థితి తలెత్తిందని తెలిపారు. చెరువులు ఆక్రమణకు గురైనందున వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడితే ఇక గ్రామా నికి నీటి కష్టాలు తప్పవని హెచ్చరించారు. గ్రామానికి ప్రధాన నీటి ఆధారమైన చాయమ్మ చెరువు ఆక్రమణలపై ప్రభుత్వం వెంటనే విచారణజరిపి, బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని, చెరువు పూర్తి విస్తీర్ణం చూపి, పూర్తి స్థాయి నీటి మట్టం నీటితో నింపాలని డిమాండ్ చేశారు. చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమించనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మారెడ్డి పై నిరాధార వార్తలు రాస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని టీడీపీ నాయకుడు జల్లెల కొండలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని కొందరు ఎమ్మెల్యే పై నిరాధారణ ఆరోపణలు చేయ డం సబబు కాదన్నారు. మాచర్ల నియోజకవర్గాన్ని వైసీపీ నేతలు భ్రష్టు పట్టించారని, నిజాయితీకి మారుపేరైన బ్రహ్మారెడ్డి పై అసత్య అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.

ప్రతి ముప్పై సెకండ్లకు ఒకరికి పక్షవాతం

- 'పక్షవాతం అవగాహన సదస్సు'లో డాక్టర్ విజయ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశంలో ప్రతి ముప్పై సెకండ్లకు ఒకరికి పక్షవాతం వస్తుందని న్యూరో సైన్సెస్ హెచ్ఓడీ, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎలెక్ట్ డాక్టర్ పి.విజయ అన్నారు. 4వ వంతు మంది 50 సంవత్సరాల లోపు వారే కావడం ఆందోళన కరమని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచ పక్షవాతం దినోత్సవం సందర్భంగా కొత్తపేటలో ఉన్న లలిత సూపర్ స్పెషాలిటీ ప్రాంగణంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటె డెంట్ డాక్టర్ ఉమా శంకర్ అధ్యక్షతన పక్షవాతంపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ధూమపానం, మద్యపానం పూర్తిగా మానివేయాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, బ్లడ్ కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానం, యోగ వంటివి చేయాలని కోరారు. డాక్టర్ ఉషా కిరణ్, డాక్టర్ రామచంద్ర, డాక్టర్ కిరీటి, డాక్టర్ సంతోష్, న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ అజయ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని జీవీ, మక్కెన సందర్శన

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో సుపరి పాలనను ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత యువత, పట్టభద్రులపైనే ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వారి ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లే బాధ్యత సీఎం చంద్రబాబు, ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుం టుందని హామీ ఇచ్చారు. వినుకొండ శివయ్య స్థూపం సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కేంద్రాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సందర్శించారు. పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించి వారితో ముచ్చటించారు. 2022లో డిగ్రీ పూర్తయిన వారు కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. నవంబర్ 5 నాటికి ఈ ప్రక్రియ దాదాపు పూర్తవుతు ందని, తర్వాత ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉండదు కాబట్టి ముందుగానే ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పత్తి పూర్ణచంద్రరావు, పివి సురేష్ బాబు, లింగా రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి : ఆళ్ళ హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రతీ రోజు వేలాది మంది రోగులు చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారని, వారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్‌గా నూతన ంగా నియమితులైన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ రమణ యశస్వని మంగళవారం అయన ఛాంబర్‌లో కలిసి అభినందనలు తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించే విధంగా కృషి చేయాలని అయన రమణ యశస్విని కోరారు. కార్యక్రమంలో వడ్డె సుబ్బారావు, సాయి, తేజ, బాలు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MANYAM UMADEVI W/o. Manyam Trinesh, Resident of Door No.63-15-2018, Near Ganganamma Temple, Yadava Bazar, Old Guntur, Guntur, Guntur District, A.P. That my son name have changed from KOPPULA LOKESH S/o. Koppula Hari Krishna (Old Name) to MANYAM LOKESH S/o. Manyam Trinesh (New Name). Hereafter he will be called as MANYAM LOKESH S/o. Manyam Trinesh (New Name).

CHANGE OF NAME

I, Danaboina Yallamandarao (Old Name), S/o. Kotaiah, R/o. D.No. 2-105, Chintalapudi (V), Duggirala (M), Guntur Dist. - 522 330, A.P. I, declare that I, have changed my name as DANABOYINA YALLAMANDARAO (New Name). Here after my name is known and called as DANABOYINA YALLAMANDARAO.

పత్రికా ప్రకటన

గుంటూరు జిల్లా పెదనందిపాడు(మం), కట్రపాడు గ్రామ జిరాయితీలో మదమంచి నాగేంద్రమ్మ W/o. బాబూరావు అనువారికి సర్వేనెంబర్ 41-5B2 లో 0.53 సెంట్లు పొలము కలదు. వారు రిజిస్ట్రర్ ఆఫీస్ కి వెళ్లి వారి పేరు మీద అడంగల్ మరియు 1B తీసుకునుటకు ప్రయత్నించగా ఆ భూమి కొల్లా రామాంజనేయులు, S/o.సుబ్బారావు, కొల్లా పద్మావతి, W/o.వీరయ్య అనే ఇరువురి పేర్ల మీద నమోదయి ఉన్నది. ఈ విషయమును పెదనంది పాడు తహసీల్దార్ కార్యాలయం నందు సంప్రదించ గా పైన తెలిపిన వ్యక్తులు ఇరువురు మీ వద్ద ఉన్న డాక్యుమెంట్లు మరియు పాస్‌బుక్ జిరాక్స్ తో పెద నందిపాడు తహసీల్దార్ కార్యాలయమునందు సంప్రదించాలని కోరి ఉన్నారు. వేరే పక్షంలో కార్యాలయంలో అందుబాటులో ఉన్నటువంటి రికార్డు దాఖలకు తగు చర్యలు తీసుకొబడును.

వివరములకు:
9949063114 నెంబరును సంప్రదించవలెను.

శ్రద్ధతో విధులు నిర్వర్తించండి: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పరిపాలన సిబ్బంది ప్రతిఒక్కరూ శ్రద్ధతో, ఆసక్తితో విధులు నిర్వర్తించాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందితో మంగళవారం ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఎస్పీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే పోలీసులకు శాఖాపరంగా అందవలసిన(శాలరీ ఇంక్రిమెంట్లు, పదవీ విరమణ, మరణానంతర ప్రయోజనాలు తదితరాలు) అన్ని ప్రయోజనాలను సకాలంలో అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వేచ్ఛాయుత పని వాతావరణం కల్పించి, విధులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూ ర్చడం జరుగుతుందని చెప్పారు. విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు, సవాళ్లు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పరిపాలన సిబ్బంది అందరూ స్నేహ పూరిత వాతావరణంలో విధులు నిర్వహించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణమూర్తి, కార్యాలయ ఏఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు దీపం-2 పథకం వర్తించేలా చర్యలు : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్ అన్నారు. జిల్లాలోని అన్ని ఆయిల్ కంపెనీల గ్యాస్ ఏజెన్సీలు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల సేల్స్ మేనేజర్లతో మంగళవారం జేసీ సమావేశం నిర్వహించి అవగాహన దీపం-2 పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పథకం యొక్క ఉద్దేశ్యాన్ని అర్థంచేసుకుని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొదటి సిలిండర్ బుకింగ్ కోసం ఎక్కువ రద్దీ ఉండవచ్చని, దీనిని దృష్టిలోపెట్టుకుని భారీ క్యూ లైన్లలో వినియోగదారులు వేచిచూడకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మొదటి సిలిండర్ బుకింగ్ కోసం ఈ నెల 29వ తేదీ నుండి మార్చి 31, 2025 వరకు వ్యవధి ఉన్నందున, వినియోగదారులు తొందరపడాల్సిన అవసరం గానీ ఆందోళన చెందాల్సిన పని లేదు. ఏజెన్సీల నిర్వాహకులు అర్థం చేసుకుని వారి వారి డెలివరీ బాయ్స్ ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించాలని గ్యాస్ ఏజెన్సీలకు విజ్ఞప్తి చేసారు.

ప్రజా ఫిర్యాదులపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వినుకొండ : పచ్చదనం, పరిశుభ్రం సహా అన్నింటా వినుకొండ పట్టణం ఆదర్శంగా నిలవాలని అధికారులను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించారు. ప్రజాఫిర్యాదులపై మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టి వేగంగా పరిష్కారాలు చూపాలని స్పష్టం చేశారు. వినుకొండ పట్టణ ప్రజలకు పురపాలక సంఘం ద్వారా సమర్థ సేవలు అందించడం, జవాబుదారీ తనం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నెంబర్ 9933585 666 ను ఏర్పాటు చేశారు. ఆ గ్రీవెన్స్ నెంబర్‌కు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆవిష్కరించారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయంలో మరమ్మ తులకు గురైన వీధి దీపాలతో పాటు కొత్తవాటిని ఎమ్మెల్యే జీవీ పరిశీలిం చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ చంద్రబోస్ మాట్లాడుతూ వీధి దీపాలు, తాగునీటి సమస్యలు, పైపులైన్ లీకేజీ, శానిటేషన్ సమస్యలతో పాటు ఇతర ఇబ్బం దులు ఉన్న వారు పేరు, చిరునామాతో 99335856 66కు వాట్సాప్ మాత్రమే చేయాలని సూచించారు. గ్రీవెన్స్ నెంబర్‌కు వచ్చిన సమస్యలను 24 గంటల్లోగా పరిష్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సలహాలు, సూచన మేరకు ఈ గ్రీవెన్స్ నెంబరు ఏర్పాటు చేశామని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచారం చేస్తామన్నారు.

ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా వేపురి, జగతాపు

విశాలాంధ్ర-గురజాల : ప్రభుత్వ ఇంటర్‌మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ కోరారు. నియోజకవర్గంలోని ఎస్టీయూ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ గురజాల నియోజకవర్గ నిర్మాణ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకి ముఖ్యఅతిథిలుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రమణారెడ్డి, పట్టణ కార్యదర్శి కృష్ణ నాయక్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కారం విద్యా ర్థుల పోరాటం వల్లే జరుగుతుందని అన్నారు. దేశ స్వాతంత్రంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 89 సంవత్స రాలుగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని పోరాటాలు కొనసాగిస్తూనే ఉందని తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్య విధానాం వలన అనేక మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానానికి వ్యతిరేకంగా గురజాల నియోజకవర్గంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సుమారుగా 70 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు జీఓ 77 వలన ఉన్నత పీజీ విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. గతంలో యువగళం పాదయాత్రలో నేటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జీఓ 77ను రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట మీద నిలబడి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారని పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శు లుగా సాయి, మధు మరొక 11 మంది సభ్యులతో నియోజకవర్గ సమితిని ఎన్నుకున్నారని తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ నాగలక్ష్మి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్ అధికారి, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు పూర్తికి, స్టేజ్ కన్వర్షన్‌కు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలతో ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 ఇళ్ళ నిర్మాణాలకు లబ్ధిదారులను గుర్తించేందుకు ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా నిర్దేశిత మార్గ దర్శకాల ప్రకారం సచివాలయ, హౌసింగ్ అధికారులు సర్వే నిర్వహించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0 లో మంజూరై ఇప్పటికి వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్న వాటిపై నిర్దేశించిన ఫార్మేట్‌లో నవంబరు 15 నాటికి నివేదిక అందించాల న్నారు. పల్లె పండుగలో ఉపాధి హామీ పథకంలో గ్రామల్లో శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు పనులు నూరు శాతం సత్వరమే ప్రారంభించేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి బసు, సిపిఓ శేషశ్రీ, సమగ్ర శిక్ష ఎపిసి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 17,75,789 మంది ఓటర్లు

జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 కి సంబంధించి 29-10-2024న ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 17,95,789 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2025, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓటర్ల నమోదుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, ఈఆర్వో లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, డీఆర్డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర-శావల్యాపురం: బాల్ బ్యాడ్మింటన్ అండర్ 14,17 బాలికల ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు పలనాడు జిల్లా స్కూల్ గేమ్స్ అసిస్టెంట్ సెక్రటరీ రాగుల రాధా కృష్ణమూర్తి తెలిపారు. మండలంలోని స్థానిక జడ్పీ పాఠశాల మైదానంలో అండర్ 14,17 బాలికల బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి ఎంపిక పోటీలను మంగళవారం నిర్వహిం చారు. ఉమ్మడి గుంటూరు జిల్లా 15 పాఠశాలల నుండి 100 మంది క్రీడాకారులు హాజరై క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ ఎంపిక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. అండర్ 14కి ఎంపికైన వారు నవంబర్ 6నుంచి 8వ తేదీ వరకు అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు రాధాకృష్ణ మూర్తి వెల్లడించారు. అండర్ 14కి సెలక్షన్ కమిటీ సభ్యులు కే శ్రీనివాసరావు, బి శ్రీనివాసరావు ఖాదర్ మస్తాన్ వ్యవహరించి లలిత, శ్రీహర్షిత, విజయమణి, యశస్వీణి, రాజశ్రీ, వర్ష, సువర్ణ, పర్వీన్, హారిక, అక్షయ, జ్యోతిక, గుణాని, ప్రణతి లిజిలను రాష్ట్ర స్థాయి జట్టుకి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి, పలనాడు జిల్లా పిఈటి అధ్యక్షులు ఖాదర్ మస్తాన్ వలి, ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాట్మింటన్ కార్యదర్శి శివశంకర్, ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాట్మింటన్ అసోసియేషన్ మెంబర్ సాంబిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్ కుమార్, స్టాఫ్ సెక్రటరీ బీవీ నాగేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస రాజు, గురుబాబు, రికార్డ్ అసిస్టెంట్ కొడాలి శ్రీకాంత్, ఉపాధ్యా యులు, వివిధ పాఠశాల పీఈటీలు పాల్గొన్నారు.

వరి పంటను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండల పరిధిలోని పుసులూరు రైతు సేవాకేంద్రం పరిధి లోని పమిడివారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె రైతు కొమరనేని సోమశేఖర్ పొలంలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్న బిపిటి 2841 (బ్లాక్ రైస్) బిపిటి 2858(రెడ్ రైస్)వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం తయారీ విధానాన్ని, వాటి ఉపయోగాలను కలెక్టర్ నాగలక్ష్మికి వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరు చిరుపొట్ట దశలో ఉందని కావున దోమపోటు, మరియు అగ్గి తెగులుకు నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచిం చారు. పశుపోషణ జేడీ నరసింహారావు, ఐసిడి ఎస్ పిడి ఉమాదేవి, జిల్లా హార్టికల్చర్ అధికారి రవీంద్ర బాబు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారిని సుధారాణి, తహసీల్దార్ శంకర్ బాబు, సర్పంచి పమిడి సీతారత్నం, మండలస్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాల అంగన్వాడీ కేంద్రం పరిశీలన

పరిధిలోని వరగాని గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ పి.శంకర్ బాబు, ఎంఈఓలు ముద్దన శ్రీనివాసరావు, పోపూరి జాకబ్ తదితరులు ఉన్నారు.

కౌలు బకాయిలు చెల్లించాలి : డిప్యూటీ సీఈవో

విశాలాంధ్ర-దాచేపల్లి: జిల్లా పరిషత్‌కు చెందిన వ్యవసాయ భూములకు సంబంధించిన కౌలు బకాయిలను తక్షణమే చెల్లించాలని డిప్యూటీ సీఈఓ సీహెచ్ కృష్ణ రైతులను కోరారు. మంగళ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాటి రైతులతో పాటు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కౌలు బకాయిలు చెల్లించని రైతులకు నోటీసులు ఇవ్వాలన్నారు. సమావే శంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏఓ పాపకుమారి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో ఇటీవల ఓ ఇంట్లో జరిగిన చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై పాపారావు చెప్పారు. గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామానికి చెందిన నిందితుడు చిన్న సైదారావును అరెస్టు చేసి మంగళ వారం గురజాల కోర్టుకు హాజరుపర్చగా న్యాయ మూర్తి రిమాండుకు ఆదేశించినట్లు తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా శాప్ కార్యకలాపాలు

-ఏకతాటిపై శాప్ అధికార యంత్రాంగం

- క్రీడాకారుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : కూటమి ప్రభుత్వంలో శాప్ కార్యకలాపాల నిర్వహణ ఇకపై ప్రణాళికాబద్ధంగా ఉంటుందని, గత వైసీపీ ప్రభుత్వంలా కాకుండా క్రీడారంగం అభివృద్ధే అజెండాగా శాప్ పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక నెల్లూరు, తిరుపతి, హిందూపురం, శ్రీకాళహస్తి, పూతలపట్టు, చిత్తూరు, తెనాలి వంటి ప్రాంతాల్లో పర్యటించి కేవీకే నిర్మాణాలు, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంల నిర్మాణాలను పరిశీలించామన్నారు. క్షేత్రస్థాయిలో వాటి ప్రగతి చాలా దారుణంగా ఉందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత క్రీడాకారుల కోసం 2014లో సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు కేవీకేల నిర్మాణాలను ప్రారంభించి 80శాతానికిపైగా వాటిని పూర్తి చేశారన్నారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని కనీసం పట్టించుకోకుండా వదిలేసిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని సత్వరమే వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా క్రీడాకారులు రాణించాలనేదే సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంకల్పమన్నారు. దానిలో భాగంగానే క్రీడాకారులకు ప్రయోజనకరంగా ఉండేలా స్పోర్ట్స్ పాలసీలను తీసుకొస్తున్నామన్నారు. కుగ్రామాల నుంచి సైతం పేద క్రీడాకారుల గుర్తింపు, క్రీడాకారులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై శాప్ ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ముఖ్యంగా 2027లో మన రాష్ట్రంలోనే నేషనల్ గేమ్స్ నిర్వహించాలనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబునాయుడు గారు ఉన్నారన్నారు. ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయమన్నారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో గత వైసీపీ ప్రభుత్వం క్రీడాకారులతో ఆడుకుందని, క్రీడారంగాన్ని రాజకీయక్రీడగా మార్చిందని శాప్ ఛైర్మన్ రవినాయుడు ధ్వజమెత్తారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఏ ఒక్కరినీ విడిచిపెట్టమని, ఇప్పటికే పలు విద్యార్థి, యువజన సంఘాల నుంచి ఫిర్యాదులు కూడా అందాయన్నారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.119కోట్లకుపైగా కాజేశారని, క్రీడాకారులకు నాసిరకం కిట్లు అందజేసి, వారి నిధులను సైతం కాజేసిన దుర్మార్గులు వైసీపీ నేతలని ఆయన దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని 20 ఏళ్ల వెనక్కి నెట్టేసిందని, క్రీడారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకొస్తామని, ఆ దిశగా ఇప్పటికే క్రీడారంగంలో అనేక మార్పులు చేపట్టామన్నారు. అలాగే క్రీడాకారులకు కానీ, కోచ్‌లకు కానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ముఖ్యంగా శాప్‌లో ఒక్కొక్కరూ ఒక్కో విధంగా కాకుండా క్రీడాశాఖ మంత్రి వర్యులు, శాప్ ఎండీ, శాప్ ఛైర్మన్, శాప్ సెక్రటరీతో సహా ఏక నిర్ణయాలతోనే శాప్‌ను తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే శాప్‌లో ప్రక్షాళన మొదలైందని, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీల్లో కూడా గ్రీవెన్ సెల్ నిర్వహించి క్రీడాకారుల నుంచి అసోసియేషన్ల నుంచి వినతులు స్వీకరిస్తున్నామన్నారు. వాటిని ఎప్పటికప్పుడు శాప్ స్టేట్ కార్యాలయానికి పంపించేలా జాగ్రత్తలు చేపట్టామన్నారు. అలాగే ఫేక్ సర్టిఫికెట్లు, ఫేక్ అసోసియేషన్ల కట్టడికి అసోసియేషన్ల నిర్వాహకులు సహకరించాలని కోరారు. పక్క రాష్ట్రాల్లో పారిశ్రామికవేత్తలు తమ క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడారంగం అభివృద్ధికి తోడ్పడుతున్నారని వివరించారు. అలాగే మన రాష్ట్రంలో కూడా పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, ఇప్పటికే పీపీపీ విధానాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

సులభతరంగా వృద్ధి హోమ్...గృహ రుణాలు

విశాలాంధ్ర-విజయవాడ: గృహ రుణాలు కోరే వారి అందరికీ సులభతరంగా అందించేందుకు తమ సంస్థ ప్రణాళికలు రూపొందించినట్లు వృద్ధి హోమ్ ఫైనాన్స్ ఎండీ సుంకు రామ్‌నరేష్ తెలిపారు. ఈ మేరకు తమ టెక్నాలజీ ఆధారిత గృహ ఆర్థిక సంస్థ వృద్ధి హోమ్ ఫైనాన్స్ రూ. 310 కోట్లు సిరీస్ బీ ఫండింగ్‌ను సేకరించిందన్నారు. ఈ కార్యక్రమానికి నార్వెస్ట్ వెంచర్ పార్ట్నర్స్ నాయకత్వం వహించగా ఎలివేషన్ క్యాపిటల్ కంపెనీ స్థాపకులు కూడా ఇందులో భాగస్వాములు అయ్యారన్నారు. భారతదేశంలో గృహ ఆర్థిక సేవలను అందరికీ అందుబాటులోకి తేవడం వృద్ధి లక్ష్యం అన్నారు. అధిక కస్టమర్ సెంట్రిసిటీ, సరైన రిస్క్ మేనేజ్‌మెంట్ పద్ధతులు బలమైన పంపిణీ నెట్‌వర్క్‌తో వృద్ధి హోం ఫైనాన్స్ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణలలో 51 శాఖలతో రూ. 200 కోట్ల కంటే ఎక్కువ ఏయూఎం కలిగి ఉందన్నారు. నార్వెస్ట్ వెంచర్ పార్ట్నర్స్ ప్రిన్సిపల్ నిఖిల్ కూకడా మాట్లాడుతూ ఈ తాజా పెట్టుబడితో వృద్ధి హోం ఉన్న ప్రదేశాల్లో మరింతగా విస్తరించడమే కాకుండా, తన టెక్నాలజీ మౌలిక సదుపా యాలను కూడా బలపరుస్తుందన్నారు. దీనితో కస్టమర్ అనుభవం సులభంగా ఉంటుందని, ఈ ప్రక్రియ లోన్ అప్లికేషన్ నుండి డిస్బర్స్‌మెంట్ సర్వీసింగ్ వరకు కస్టమర్ ప్రయాణాన్ని ఎల్లప్పుడూ సౌకర్యవంతంగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధి టీం రామ్, సందీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

టైక్వాండో ఛాంపియన్ కేబీఎన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల టైక్వాండో ఛాంపియన్‌గా తమ కళాశాల విద్యార్థి మధు నిలిచాడని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి తెలిపారు. తమ కళాశాల విద్యార్థి కే మధు బంగారు పతకం సాధించి తమ కళాశాల కీర్తిని ఇనుమడింపజేశాడని పేర్కొన్నారు. కైకలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల జరిగిన ఈ పోటీల్లో తమ విద్యార్థి బంగారు పతకం సాధించటమే కాకుండా జమ్మూకాశ్మీర్‌లో జరిగే ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయ టైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి మధును, తీర్చిదిద్దిన కళాశాల క్రీడా విభాగాధిపతి డీ హేమచంద్రరావులను హిందూహైస్కూల్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణరావు అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వర రావు, పీఎల్ రమేష్, డాక్టర్ కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లైఫియస్ ఫార్మా యొక్క ప్రతిష్టాత్మకమైన పెన్సిలిన్-జి పరిశ్రమ ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : లైఫియస్ ఫార్మా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఏర్పాటు చేసిన అత్యాధునిక 15,000 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన పెన్-జి తయారీ కేంద్రాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించినట్లు లైఫియస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎం.వి. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మా పెన్-జి పరిశ్రమ దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి అత్యవసర ముడి పదార్థాల దిగుమతులను తగ్గించడంలో ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. భారత ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు మద్దతుగా భారతదేశాన్ని అంతర్జాతీయ ఔషధ తయారీ రంగంలో కేంద్ర బిందువుగా నిలిపే లక్ష్యంలో భాగంగా ఇదో కీలక పరిణామంగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో జగత్ ప్రకాష్ నడ్డా (కేంద్ర రసాయనాలు ఎరువులు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి), డాక్టర్ మన్సుఖ్ మాండవియా (కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి) ,. అనుప్రియా పటేల్ (కేంద్ర సహాయ మంత్రి రసాయనాలు ఎరువులు, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం శాఖ), ప్రతాప్ రావు జాదవ్, (ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి), సుశ్రీ శోభా కరంద్లాజే (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి) సమక్షంలో దృశ్య మాధ్యమం ద్వారా పాల్గొన్నట్లు తెలిపారు.

ఆడపిల్లల రక్షణ, విద్య అందరి బాధ్యత

మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఉమాదేవి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆడపిల్లల రక్షణ, విద్య మనందరి బాధ్యతని, అమ్మాయిలు ఉన్నతంగా ఎదిగేందుకు మనం తోడుగా నిలవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఉమాదేవి అన్నారు. విజయవాడ రూరల్ మండలం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆటోనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో...బేటా పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలు, మహిళ సంరక్షణ కార్యదర్శులు, ఏఎస్ఎం, అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా, వాటివల్ల వచ్చే అనర్థాలపై బాలికల తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సీడీపీవో మంగమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలకు కారకులైన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయా చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. పోక్సో చట్టంతో పాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ డీసీపీ రాజేశ్వరరావు వివరించారు. విద్యార్థులు ప్రలోభాలకు గురికాకుండా విద్యపై దృష్టిపెట్టి ఉన్నత భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలన్నారు. బాలికలు, యువతులు, మహిళలకు 1098, 100, 112, 181, 101 హెల్ప్‌లైన్ నెంబర్లు ఏవిధంగా ఉపయోగించుకోవచ్చో వివరించారు. ఎస్ఐ వరలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు ఫోన్ వాడకాన్ని తగ్గించి, చదువుపై దృష్టిపెట్టి, తమకాళ్లపై తాదు నిలబడేలా ఆదర్శంగా నిలవాలన్నారు. అబ్బాయి, అమ్మాయి అనే తేడాలే కుండా ఇద్దరినీ సమానంగా చూడాలని, పిల్లలు మానసికంగా బలంగా ఉండే లా ఒత్తిడికి గురికాకుండా ఉండాలని సైకాలజిస్టు సునీత రాకేశ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అవినీతికి దూరంగా పని చేయాలి...!

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేలో ప్రతి అధికారితో పాటు ఉద్యోగులందరూ అవినీతికి దూరంగా పూర్తి పారదర్శకతతో పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందాలని సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్,చీఫ్ విజిలెన్స్ అధికారి డి.వినయన్ సూచించారు. విజయవాడ డివిజన్‌లో విజిలెన్స్ వీక్ సందర్భంగా మంగళవారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో సెమినార్ నిర్వహించారు.దీనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విజయవాడ డివిజన్ విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌కు నాందిగా ఔట్‌రీచ్ క్యాంపెయిన్‌లను చురుగ్గా చేపట్టడం పట్ల అభినందనలు తెలిపారు. అత్యాశ, అవకాశం, ప్రలోభాలు, విలువ వ్యవస్థ లేకపోవడం,సరిగాలేని తనిఖీలు, బ్యాలెన్స్‌ల వల్ల సమాజంలో అశాంతి,అధిక సంపద,శక్తి పోగుపడటం వల్ల అవినీతి పుట్టుకొచ్చిందన్నారు.అలా కాకుండా పరిమిత చేతుల్లో విజిల్ బ్లోయర్ రక్షణ, సామర్థ్య నిర్మాణ చర్యలు,అంతరాలను గుర్తించడం, క్షుణ్ణంగా విశ్లేషణతో తనిఖీలు ఉంటే అవినీతిని నిర్మూలించడానికి ఉత్తమ మార్గాలు ఉంటాయన్నారు.విజిలెన్స్ విభాగం నిరంతర ప్రయత్నంలో వ్యవస్థాగత మెరుగుదల,పారదర్శకత, జవాబుదారీతనం, వ్యవస్థలోని లోపాలను తగ్గించడం చుట్టూ తిరుగుతుందన్నారు. మనం అభివృద్ధి చెందని దేశం నుండి అభివృద్ధి చెందిన దేశంగా మారుతున్నామని, అవినీతిని రూపుమాపాలని సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. అనంతరం గౌరవ అతిథిగా విచ్చేసిన డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ మాట్లాడుతూ పబ్లిక్ ఇంటరెస్ట్ డిస్క్లోజర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇన్ఫార్మర్స్ (పిఐడిపిఐ) రిజల్యూషన్ క్యాంపెయిన్, కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌లు, ఎథిక్స్, గవర్నెన్స్‌పై సెమినార్లు నిర్వహిస్తున్నందుకు సిబ్బంది శాఖను ఆయన ప్రశంసించారు. అవినీతిని సమర్థవంతంగా ఎదుర్కోవడా నికి వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావడానికి ప్రివెంటివ్ విజిలెన్స్ మరియు లెవరేజింగ్ టెక్నాలజీ రెండు ఉత్తమ పద్ధతులు అని అన్నారు. సిబ్బంది అందరూ విజిలెన్స్ విభాగంలో తమవంతుగా భాగస్వాములు కావాలని, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ సెమినార్‌కు ముందు సిబ్బంది కోసం రన్ ఫర్ యూనిటీ క్యాంపెయిన్ నిర్వహించారు.అనంతరం విజిలెన్స్‌పై మూడు నెలల ప్రచారం లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు డిఆర్ఎం అవార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎమ్స్ పి.ఇ.ఎడ్విన్ (మౌలిక సదుపాయాలు), శ్రీనివాసరావు కొండ, (ఆపరేషన్స్), రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు నైపుణ్య గణన సర్వే

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ లోని మీకోసం సమావేశ మందిరంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందితో మంగళవారం నిర్వహించిన కార్యశాలలో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ పాల్గొని పలు సూచనలు చేశారు.జిల్లాలో ఉపాధి అవకాశాల కల్పనకు, నైపుణ్య గణన ఎంతో దోహద పడుతుందని, ఈ సర్వేకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఐదు సంతకాలలో నైపుణ్య గణన ఒకటని, యువతకు అవసరమైన నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో నైపుణ్య గణన మొదట పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరిలో నిర్వహించారని, ఇపుడు రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసేందుకు నైపుణ్య గణనలో పనిచేసిన ఆరుగురు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరిస్తూ జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరిని ఎంపిక చేసిన సచివాలయ సిబ్బంది మండల స్థాయిలో శిక్షణ ప్రారంభిస్తారని, ఇక్కడ శిక్షణ పొందినవారు వారి పరిధిలో మిగిలిన సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇస్తారని తెలిపారు. జిల్లాలోని ఇంజనీరింగ్, మెడికల్, ఫార్మసి, డిప్లమా కళాశాలలను గుర్తించి అక్కడి విద్యార్థులకు నైపుణ్యగణన ప్రాముఖ్యతను వివరించి స్వీయ గణన చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. సర్వేలో విద్యార్హతలు, నైపుణ్యాలు, ప్రస్తుత ఉపాధి వివరాలు, సామాజిక ఆర్థిక స్థితిగతులు, ఆకాంక్షలు తదితర ప్రశ్నల ద్వారా ప్రత్యేకంగా రూపొందించబడిన నైపుణ్యం మొబైల్ యాప్ ద్వారా సమాచారం సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇంటింటికి వెళ్లి 15 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఒక్కరితో సర్వే చేపట్టి డేటా సేకరించాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసి నైపుణ్య గణన ఉపయోగాలను వారికి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ రవికాంత్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులతో మర్యాదగా మెలగాలి

నగరంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మొక్కను అందించి జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వృద్ధులు, దివ్యాంగుల పట్ల మర్యాదగా ప్రవర్తించడం, వారికి అండగా నిలిచి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ పోలీస్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ చట్టం చేసిందని, చట్ట ప్రకారం ఎవరైతే పిల్లలు వృద్ధులైన తల్లిదండ్రులను సరిగా చూసుకోని పక్షంలో వారికి నెలకు 10 వేల రూపాయల చొప్పున అందించాల్సి ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వృద్ధ తల్లిదండ్రులు ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు వస్తే వారి పట్ల సానుకూలంగా వ్యవహరించి వారి సమస్యను సంబంధిత రెవెన్యూ అధికారికి రిఫర్ చేయాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీకి చైర్మన్‌గా కలెక్టర్, మండల స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేశామని, అందులో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సభ్యులుగా ఉంటారని వివరించారు. మండల స్థాయిలో నెలకు ఒకరోజు ప్రత్యేకంగా వృద్ధులకు సంబంధించిన సమస్యలను సమీక్షించి పరిష్కరిస్తారని చెప్పారు. సమాజంలో దుర్భర స్థితిలో ఉన్న దివ్యాంగులను చిన్నచూపుతో చూస్తున్నారనే భావం వారిలో ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చే దివ్యాంగుల పట్ల మర్యాదగా ప్రవర్తించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో దివ్యాంగులు ఈ విషయం వెల్లడించారని, జాతిపిత మహాత్మాగాంధీజీ చెప్పినట్లు చిట్టచివర వరుసలో ఉన్న వ్యక్తునకు సేవలు అందించడం ముఖ్యమని, మన వృత్తికి సంతృప్తికరమన్నారు. దివ్యాంగుల ఆస్తులను ఎవరైనా కబ్జా చేసినా వారిపై దాడి చేసినా వారికి అండగా నిలబడి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయాన్ని తీవ్రమైనదిగా పరిగణించాలని కలెక్టర్ డీకే. బాలాజీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి. సత్యనారాయణ, జిల్లాలోని పలువురు డీఎస్పీలు, ఎస్డిపిఓలు, స్టేషన్ హౌస్ అధికారులు, సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పోలీస్ కళ్యాణమండపంలో కృష్ణాజిల్లా పోలీసులు రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు అన్నారు. రక్తదాన శిబిరంలో సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపడానికి పోలీస్ అధికారులు స్వయంగా రక్తదానం చేశారు. ప్రజల రక్షణ, అసాంఘిక శక్తుల అణిచివేతలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ పుడమిపై ప్రత్యామ్నాయంగా తయారు చేయలేనిది ఏదైనా ఉందంటే అది మానవ రక్తమే అని అలాంటి రక్తం సమయానికి అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రక్తదానం చేయడానికి ఉత్సాహం చూపుతున్న ప్రజలకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. రక్తదానం చేసిన మీరు ఎంతోమందికి ఆదర్శమన్నారు. క్షణం తీరిక లేకుండా విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే జీవితంలో అన్నీ సాధించినట్లే అన్నారు. రక్తదాన శిబిరంలో చిలకలపూడి ఎస్సైక్టర్ అబ్దుల్ నబీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ రవికిరణ్, ఇతర పోలీస్ అధికారులు రక్తదానం చేశారు. విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా ముందుకువచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని వారి వద్దకు వెళ్లి ఎస్పీ కరచాలనం చేసి, పండ్లరసాలు, బిస్కెట్ ప్యాకెట్లుతో పాటు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి. సత్యనారాయణ, బందరు డిఎస్పి అబ్దుల్ సుభాన్, ఏఆర్ డిఎస్పి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా. డి. రాజశేఖర్ పోలీస్ వెల్ఫేర్ హాస్పటల్ డా. వంశీకృష్ణ, చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్, రవికిరణ్, రాఘవయ్య, రవికుమార్ ఇతర పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని గోగినేనిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో, "ప్రభుత్వ పాఠశాలల విజయభేరి" కార్యక్రమం నిర్వహణలో భాగంగా డి.పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు డా. డి.శ్రీను ముఖ్యఅతిథిగా హాజరై. మాట్లాడుతూ, నేడు చాలా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పోటీ పడుతూ, మంచి ప్రతిభను కనబరుస్తున్నాయన్నారు. 2023 లో పది ఫలితాల్లో ఫలితాలలో 92.4 శాతం ఉత్తీర్ణత పొంది, మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించటం అభినందనీయమన్నారు. డి.పి.ఆర్.టి.యు సంఘ పక్షాన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావును పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.సుధాకరరావు, ఎన్.బసవేశ్వరరావు, ఎం.పిచ్చేశ్వరరావు, డి.ఎల్.వి. బిజిలిరాణి, పి.నాగమణి, జి.మారుతి, ఆర్.సుబ్బారావు, పి.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు లను ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలతో, గోల్డ్ మెడల్స్ తో సత్కరించి, మొమెంటో లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల యొక్క అభివృద్ధి కోసం, నిత్యం శ్రమించే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను గుర్తించి, వారిని అభినందించి, ప్రోత్సహిస్తూ వారిలో తమ యొక్క బాధ్యతను మరింత పెంచేలా చేసిన డి.పి.ఆర్.టి.యు సంఘానికి, ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని నడిపిస్తున్న సంఘ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీనుకు పాఠశాల సిబ్బంది అందరి తరఫున అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

పండుగ రద్దీ నివారణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీని సమర్థవంతంగా ఎదుర్కొవటానికి డివిజన్ స్థాయిలో అన్ని ఏర్పాటు చేయటమే కాకుండా భద్రతపరంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని రైల్వే అధికారులు స్పష్టం చేశారు.దీపావళి పండుగ కారణంగా రైలు ప్రయాణానికి పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మంగళవారం రైల్వేస్టేషన్‌లో రద్దీ నివారణకు తీసుకున్న చర్యలను వివరించటానికి గైడెడ్ మీడియా టూర్‌ను నిర్వహించారు.ఈ సందర్భంది డిసిఎం ఎండీ అలీఖాన్ మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీ నివారణకు ఎస్సీ రైల్వేలో 850,విజయవాడ డివిజన్ నుండి 40 ప్రత్యేక రైలు సర్వీసులను వివిధ ప్రాంతాలకు నడుపుతున్నామన్నారు.వీటితోపాటు వెయిట్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సౌకర్యవంతంగా చేరుకోవడానికి అనుకూలంగా ఇప్పటికే ఉన్న రైళ్లకు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ వల్లేశ్వర బి.తోకల నేతృత్వంలో రద్దీగా ఉండే ప్రయాణ సమయాల్లో క్యూలు, రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి స్టేషన్లలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్.),టిక్కెట్ చెకింగ్ సిబ్బందిని నియమించామన్నారు. రైళ్లలోని అన్ని రిజర్వ్ కోచ్‌లను పర్యవేక్షించడానికి తగినంత టిక్కెట్ చెకింగ్ చెకింగ్ సిబ్బందిని నియమించామన్నారు.ప్రయాణీకుల భద్రత రక్షణలో భాగంగా సి.సి.టి.వి లో 24 గంటలు పర్యవేక్షణ ఏర్పాటు, స్టేషన్లు, స్టేషన్ ప్రాంగణాలలో, ప్లాట్ఫామ్ రైళ్లలో ఆర్.పి.ఎఫ్. అధికారులు నిఘాను తీవ్రతరం చేయడం,భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారన్నారు. అంతేకాకుండా ఆర్.పి.ఎఫ్.,జీర్పీ సిబ్బందిని ఆకస్మిక తనిఖీలను నిర్వహించడానికి కూడా స్టేషన్లలో మోహరించామన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఎస్సీ జి.మధుసూధనరావు,స్టేషన్ డైరెక్టర్ ఎం.శైలజ,ఆర్.పి.ఎఫ్ సీఐ ఫతే అలీ బేగ్,సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-గన్నవరం : ఉంగుటూరు మండలం తేలప్రోలు లో ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సాధారణ సభ్యత్వం క్రియాశీలక సభ్యత్వాలు చేపట్టిన తెలుగు దేశం పార్టీ నాయకులు. గ్రామంలోని పట్టభద్రులను గుర్తించి రానున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లకు ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తెలుగుదేశం పార్టీ, తెలుగు యువత నాయకులు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉంగుటూరు మండలం అధ్యక్షులు ఆళ్ల కృష్ణారెడ్డి, ఉంగుటూరు మండల తెలుగు యువత నాయకులు వంగా అయ్యప్ప రెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు అలుగోజి నాగబాబు, ఆదర్శ రైతు నాయకులు మాగంటి రంగారావు, తేలప్రోలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మనోజ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ప్రమాద భీమా

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలం కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుచున్న పారిశుద్ధ్య సిబ్బందికి మరియు గ్రీన్ అంబాసిడర్ లకు పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో 10,00,00 రూ. విలువగల ప్రమాద భీమా చేయించడం జరిగిందని గుడ్లవల్లేరు పంచాయితీ కార్యదర్శి ఎ. జె. ఎల్. నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు సబ్ పోస్ట్ మాస్టర్ రాజకుమార్ మరియు వారి సిబ్బంది, గుడ్లవల్లేరు మండల పరిషత్ ఎ. ఓ ఇమ్రాన్ గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.